సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి : రాముడన్న వీరాభిమాని, టీడీపీ రాజంపేట పార్లమెంట్ క్రిస్టియన్ జనరల్ సెక్రెటరీ మల్లూరు సుభాకర్ (టోని) స్వగృహం నందు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమానికి రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య నాయకులతో కలిసి హాజరై వేడుకలను మరింత శోభాయమానంగా తీర్చిదిద్దారు. టోని స్వగృహం నందు నిర్వహించిన ఈ సెమీ క్రిస్మస్ వేడుకలు ఆత్మీయతతో, భక్తిశ్రద్ధలతో సాగాయి. కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సమాజ ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వ సందేశాలు ప్రాధాన్యంగా వెలువడ్డాయి. ఈ వేడుకలు ప్రాంతీయ ప్రజల్లో ఆనందోత్సాహాన్ని నింపి, సామాజిక సమరసతకు ప్రతీకగా నిలిచాయి.. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న క్రిస్టియన్ సోదరులందరికీ ముందస్తు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మండిపల్లి రాహుల్ రెడ్డి, గాజుల ఖాదర్ భాష, మరియు పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలీ, అర్చన విద్యాసంస్థల చైర్మన్ మదనమోహన్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, డీలర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించే వరకు ఉద్యమాలు ఆగవు - ఎమ్మెల్యే, చైర్మెన్

విశాలాంధ్ర- రైల్వేకోడూరు: రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించే వరకు ఉద్యమాలను కొనసాగి స్తామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి, ఇజెఎసి, జెఎసి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం చేపట్టిన మోటర్ బైక్ ర్యాలీ, ప్రదర్శనలు, మానవహారాలు,రిలే నిరాహారదీక్షలతో కోడూరు లో రవాణా స్తంభించిపోయింది. కూటమి నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, పంతగాని నరసింహప్రసాద్, పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, అంకిపల్లె భువనేశ్వర్,నాగినేని బాలసుబ్రమణ్యం, యామల శిద్దేశ్వర, తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి,మౌలా పఠాన్,పోకల మణి,మారెళ్ల రామకృష్?, ముత్యాల పెంచలయ్య,ఎస్ఎన్ శ్రీనివాసులు,ఎ నరసింహారెడ్డి, ఎంవి కుమార్,ఎస్ సుధర్శన్ రెడ్డి,పి రాజశేఖర్, కె చంగల్ రాజు, సి చంగల్ రాజు,బాలా కుమార్ ,మల్లెం హేమంత్ కుమార్, కుప్పాల జ్యోతి, కిరణ్,లోకనాథంఆచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగనన్న బర్త్‌డే

విశాలాంధ్ర-వేంపల్లి: స్థానిక వైసిపి కార్యాలయంలో ఆదివారం మండల కన్వీనరు చంద్ర ఓబులరెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎం జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌కట్ చేశారు. జగనన్న మరెన్నో జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరుపుకోవాలని చంద్ర ఓబులరెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమష్టి కృషితో పోలియో నిర్మూలన

విశాలాంధ్ర-వేంపల్లి: సమష్టి కృషితో పోలియోను నిర్మూలిద్దామని అందుకు ప్రతి ఒక్కరూ పాటు పడాల్సిన అవసరం ఉందని జనసేననేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కు బయనపల్లె విద్యార్థులు

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె : రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు బయనపల్లె ఎస్ వి హై స్కూల్ విద్యార్థులు ఎన్నిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దీన్ దయాల్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన జిల్లా సైన్స్ ఫెయిర్ ఎస్ వి హై స్కూల్ టీచర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 9వ తరగతి విద్యార్థులు శివశంకర్, హరిబాబు లు రూపొందించిన" స్మార్ట్ డ్రిప్ ఇరిగేషన్ సిస్టం " అనే ప్రాజెక్ట్ " సస్టైనబుల్ అగ్రికల్చర్ "అనే థీమ్ లో జిల్లా స్థాయిలో మొదటి స్థానం సంపాదించారని, ఈ సందర్భంగా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి చేతుల మీదుగా మేమెంటో, సర్టిఫికెట్లు అందుకున్నారు.

నిండు జీవితానికి- రెండు చుక్కలు

విశాలాంధ్ర-చెన్నూరు : 0-5 సంవత్సరాల చిన్నారుల్లో పోలియో సోకకుండా చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించడం ద్వారా భావి భారత పౌరుల్లో అందులో వైకల్యాన్ని సమూలంగా నిర్మూలించడానికి ఈ పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆయన చెన్నూరు బెస్త కాలనీ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. రాజశేఖర్, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు...

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 50 వ డివిజన్ అలాంఖాన్ పల్లె సర్కిల్ నందు డివిజన్ ఇంచార్జ్ పాలెం పల్లె రమణ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి జాతీయ అధ్యక్షుడు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాషా, కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్, ఎమ్మెల్సీ రామ చంద్ర రెడ్డి, రాష్ట్ర మెంబర్ మాసిమ బాబు పాల్గొన్నారు. 50 వ డివిజన్ కమిటీ అధ్యక్షులు రుకా అశోక్ రెడ్డి,రమేష్ రెడ్డి,చెన్న రెడ్డి,రవి రెడ్డి లు సభ్యులు కుమార్ ,ఈశ్వర్ ,సురేష్ ,అమృత్, జయరాజు శేఖర్, బాబు,పవన్ కుమార్ రెడ్డి,వైఎస్ఆర్సిపి రాష్ట్ర జిల్లా నగర నాయకులు దాసరి శివ ,షఫీ, మధు వర్ధన్ రెడ్డి, రమేష్ రెడ్డి, వాసు, రవి సింధే,ఫయాజ్ , జమీల్ సుభాన్ ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని జెడ్పీ ఆఫీస్ ఎదురుగా వైఎస్ఆర్సిపి జాతీయ అధ్యక్షుడు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి 53వ పుట్టినరోజు సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకుడు రహీం ఆధ్వర్యం లో జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలభిశేకం చేసి అనంతరం కేక్ కటింగ్ భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాషా, కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్, ఎమ్మెల్సీ రామ చంద్ర రెడ్డి, రాష్ట్ర నాయకుడు దుగ్గయపల్లి మల్లికార్జున రెడ్డి , డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్సిపి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి సునీల్ కుమార్ పాల్గొన్నారు..ఈ అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్లు డివిజన్ ఇంచార్జ్ లు వైఎస్ఆర్సిపి రాష్ట్ర జిల్లా నగర నాయకులు రామ లక్ష్మణ రెడ్డి, మల్లికార్జున, శివ కోటి రెడ్డి , షఫీ, రామ మోహన్ రెడ్డి, దాసరి శివ, 1 నాగరాజు ,ముని శేఖర్ రెడ్డి, రిజ్వాన్ , రవి సింధే, జమీల్, ఫయాజ్, సాయబ్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా తలారి సీతారాముడు

విశాలాంధ్ర -అట్లూరు: ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గా అనంతపురం జిల్లా. గార్లదిన్నె మండలం సిరివరం రెవిన్యూ గ్రామం కు చెందిన తలారి సీతారాముడు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు నల్లిపాగు నాగేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మద్ది ఈశ్వరయ్య ఒక ప్రకటన లో తెలిపారు..

నేడు శ్రీనివాసుని కళ్యాణం :ఆకట్టుకుంటున్న ఆలయ ముఖద్వారం

విశాలాంధ్ర - సుండుపల్లె : శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణోత్సవానికి మండల కేంద్రమైన సుండుపల్లె లోని శివాలయ ప్రాంగణం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. సుండుపల్లె నుంచి తిరుమలకు ఈనెల 30వతేదీన 17వ పాదయాత్ర ప్రారంభం కానుంది. పాదయాత్రకు ముందుగా స్వామి అమ్మవార్ల కళ్యాణం నిర్వహించడం గోవింద మాలధారణ భక్తులు ఆనవాయితీగ పెట్టుకున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది గోవింద మాల ధారణ భక్తులు, దాత మేస్త్రి వెంకటరమణ కుటుంబ సభ్యులు కళ్యాణ వేదిక తో పాటు ఆలయ ప్రాంగణాన్ని మామిడి, అరటి తోరణాలతో పాటు వివిధ రకాల పూలతో అలంకరించడంతో ఆలయం కళకళ లాడుతోంది. కళ్యాణ వేదికను బెంగుళూరు నుంచి తెప్పించిన ప్రత్యేక పూలతో తీర్చి దిద్దారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన పంది ళ్ల ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, ఆలయ ముఖద్వార ఆకట్టుకుంటోంది.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం : మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర - రాయచోటి : పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని..నిండు జీవితానికి రెండు చుక్కలు అని రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపు నిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణ లో భాగంగా అన్నమయ్య జిల్లా రాయచోటి లో డైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమం లో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో గాజుల ఖాదర్ భాష, మదనమోహన్ రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-చిట్వేలి : హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆ సంస్థ సభ్యులు కోరారు. ఈ మేరకు రాష్ట్రీయ స్వయంసేవ సంఘం స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించాలని హిందూ సమ్మేళన సమితి సభ్యులు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం చిట్వేలు లో ఆ సంస్థ సభ్యులు పాంప్లేట్లను పంపిణీ చేశారు. ఈ నెల 24 బుధవారం పాత చిట్వేలి శ్రీ వరదరాజ స్వామి దేవస్థానంలో ఉదయం 9.,30 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ముఖ్యఅతులుగా బ్రహ్మంగారిమఠం అచలానంద ఆశ్రమం విరజా నంద స్వామి, వక్త పెంచల్ రెడ్డి సందేశాలు ఇస్తారన్నారు.

ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తున్న కూటమి ప్రభుత్వం : మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి : ప్రభుత్వ విద్యావ్యవస్థను కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో బలోపేతం చేయాలనే కృత నిశ్చయంతో పనిచేస్తుందని, ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా కష్టపడి బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర రవాణా, క్రీడా మరియు యువజన శాఖా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. నేడు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి డైట్ కళాశాలలో ఎన్‌టిఏ జిల్లా అధ్యక్షులు పి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన నోబెల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వినూత్న కార్యక్రమాల ద్వారా విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు . జిల్లా అధ్యక్షులుగా నల్లమల రామాంజులు, ప్రధాన కార్యదర్శిగా శీపాల మహేష్, ఆర్థిక కార్యదర్శిగా కొండూరు మురళీమోహన్ రాజు, కార్యనిర్వాహక అధ్యక్షులుగా వి. మధుసూదన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా బచ్చల శ్రీనివాసులు, క్రమశిక్షణ సంఘ చైర్మన్ గా పి. వెంకటరమణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా సివి రమణ, కులశేఖర్ రెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా చిట్టి గారి వెంకటసుబ్బయ్య, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా సునీత, జిల్లా ఉపాధ్యక్షులుగా రాజేంద్రప్రసాద్, నాగేశ్వర నాయక్, దేవలా నాయక్, వాలు నాయక్ , జిల్లా కార్యదర్శిలుగా వెంకటరామరాజు, ఆసిఫ్, ఆంజనేయులు నాయక్, బ్రహ్మం , రాష్ట్ర కౌన్సిలర్లుగా ప్రసాద్ నాయుడు, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, వేణుమాధవ్ రాజు , తహసీన్, రమణయ్య తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారిగా కడప జిల్లా అధ్యక్షులు ఏ బి . రామకృష్ణంరాజు వ్యవహరించారు.

పోలీస్ వర్క్ అంటే టీమ్ వర్క్.. అది క్రీడల ద్వారానే సాధ్యం : జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

విశాలాంధ్ర - రాయచోటి : అన్నమయ్య జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని పరేడ్ మైదానంలో 'జిల్లా వార్షిక పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్-2025' ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి క్రీడా పతాకాన్ని ఎగురవేసి, క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. రాష్ట్ర స్థాయి పోలీస్ మీట్‌లో డెకాత్లెన్ విభాగంలో వరుసగా మూడేళ్లు గోల్డ్ మెడల్ సాధించిన హెడ్ కానిస్టేబుల్ (672) యం. చెన్నయ్య నుంచి క్రీడా జ్యోతిని స్వీకరించారు. అనంతరం రంగు రంగుల బెలూన్లు, టపాకాయల సందడి మధ్య క్రీడలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా వాలీబాల్, బ్యాడ్మింటన్ ఆడి పోలీసు క్రీడాకారుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. నేటి నుండి మూడు రోజుల పాటు (డిసెంబర్ 21, 22, 23) జరిగే ఈ పోటీలలో జిల్లాలోని 4 జోన్లు పాల్గొంటున్నాయి. 1. రాయచోటి జోన్ 2. మదనపల్లి జోన్ 3. రాజంపేట జోన్ 4. ఏఆర్ హెడ్ క్వార్టర్స్ అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, టెన్నిస్, షటిల్ బాడ్మింటన్, టగ్ ఆఫ్ వార్ఈ క్రీడా ఉత్సవానికి అనుమతినిచ్చిన రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ , ఎస్పీకి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) యం. వెంకటాద్రి) , రాయచోటి డిఎస్పీ యం.ఆర్. కృష్ణమోహన్ , మదనపల్లి డిఎస్పీ ఎస్. మహేంద్ర, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది, పోలీసు సిబ్బంది మరియు పిఈటీ మాస్టర్లు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటిల్లో సుండుపల్లె టీం ఘన విజయం



విశాలాంధ్ర - సుండుపల్లె : మండలంలో ప్రభుత్వ ఉపాధ్యా యులు రాజంపేట డివిజనల్ స్థాయిలో విజయం సాధించి అన్నమయ్య జిల్లా స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటిల్లో భాగంగా ఫైనల్ లో తలపడిన రాజంపేట డివిజన్ (సుండుపల్లి టీం), రాయచోటి డివిజన్(సంబేపల్లి టీం) పైన ఘనవిజయం సాధించింది. ముందుగా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న సంబేపల్లి టీం.. బ్యాటింగ్ కు దిగిన సుండుపల్లి టీమ్ నిర్ణీత 12 ఓవర్లు లో 3 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసారు. సంబేపల్లి టీం నిర్నిత 12 ఓవర్ లలో 9 వికెట్ల నష్టానికి కేవలం 91 పరుగులు చేసారు.సుండుపల్లి ఉపాధ్యాయులు అద్భుతమైన ప్రదర్శన తో టీమ్ కు విజయాన్ని అందించారు.

వైసిపి కార్యాలయంలో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర రాయచోటి : రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, కౌన్సిలర్లు, వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలతో కలసి భారీ కేక్ కట్ చేసి జగనన్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష , మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, వైఎస్ఆర్ సీపీ పట్టణ కన్వీనర్ నవాజ్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, నాయకులు షబ్బీర్, వైసిపి మున్సిపల్ విభాగపు రాష్ట్ర కార్యదర్శి రియాజుర్ రెహమాన్, టెలికాం సభ్యుడు అబుజర్,కౌన్సిలర్లు కొలిమి చాన్ బాష, కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్ సుగవాసి శ్యామ్,గౌస్ ఖాన్, జి ఎం డి ఇర్షాద్, మైనారిటీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నవాజ్ క్రిష్, బిసి నాయకులు వేంపల్లె అమీర్, జావీద్ ,కొత్తిమీర ప్రసాద్ , సాదక్, కో ఆప్షన్ సభ్యురాలు మైమూన్, సూర్య,శాలివాహన సంఘ అధ్యక్షుడు నాగేంద్ర, సుబ్బారెడ్డి, ఖలీల్ ,నియాజ్, నరేష్, సురేష్, జూలూ,జిల్లా విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శి ఫైజాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - లింగాల : మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చి సమీపంలో వైఎస్ఆర్సిపి యువ నాయకుడు అలవలపాటి విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీలోని యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, వైయస్ జగన్మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని యువకులంతా శుభాకాంక్షలు తెలిపారు.

ముద్దనూరులో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- ముద్దనూరు : మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయం,కోడిగాండ్లపల్లె గ్రామ సమీపంలో ఉన్న యేసు కరుణాలయం అనాధ ఆశ్రమంలో జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు.అనాథలకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేసి అల్పాహారం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లి మండలంలో ఆదివారం రోజున పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా, యువజన ఏక్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు రాయచోటి యువనేత మండిపల్లి నిచ్చాల్ నాగిరెడ్డి పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ తో పాటు, బాబుల్ రెడ్డి, జె.కె. రెడ్డి, భాస్కర్ రెడ్డి, శంకర్, మల్లీ, మాక్బూల్, చింతకుంటపల్లి బాబు,అశోక్, రవి శంకర్ రాయల్, డీలర్ అన్వార్, గురుస్వామి వెంకటేష్ యాదవ్, కావలి ఆంజనేయులు, ప్రసాద్, ఓబులేష్, ధర్మారెడ్డి, శ్రీరాములు, శ్రీనివాసులు, సాయి,కుళాయిప్ప, టీచర్ రామచంద్ర మొదలగువారు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకులు కానాల మల్లికార్జునరెడ్డి మండల పరిధిలోని రేకలకుంట పంచాయతీలో పల్స్ పోలియో కార్యక్రమాల్లో చిన్నారులకు పోలియో చుక్కలను వేసి పోలియో చుక్కల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాలేపాడు సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు శివ,వీరాంజనేయులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వడ్డెరుల ఆశాజ్యోతి వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 3వ డివిజన్ లో ఘనంగా జరిగిన కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్నగారి విగ్రహాన్ని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి ,ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సర్కిల్‌ను అధికారికంగా వడ్డెర ఓబన్న సర్కిల్గా నామకరణం చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి గారు, మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి, మాధవిమాట్లాడుతూ.. సమాజ అభివృద్ధికి వడ్డెర ఓబన్న గారి త్యాగాలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బీసీ వర్గాల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేస్తూ, అన్ని వేళల బీసీలకు తోడుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్లు సుదర్శన్ రెడ్డి (3వ డివిజన్), సుబ్బారెడ్డి (2వ డివిజన్), బాలకృష్ణారెడ్డి (8వ డివిజన్), టీడీపీ మహిళా అధ్యక్షురాలు పార్వతి, సివిల్ సప్లై డైరెక్టర్ సుబ్బరాయుడు యాదవ్, లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ లోమడ మోహన్ రెడ్డి, గిద్దంగుల శాఖ డైరెక్టర్ మురికినాటి శ్రీధర్, బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షుడు దేరంగుల శ్రీనివాసులు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ గండికోట వెంకట సుబ్బయ్య, జానకిరామ్, శీను, రమణయ్య, మల్లి, లింగమూర్తి సుబ్రమణ్యం, వీరయ్య, వెంకటసుబ్బయ్య, వెంకటేష్, పవన్ కుమార్, సురేష్ బాబు, వెంకటరమణ, భైరవుడు వెంకటేశు, బాలకృష్ణ, రాజకుల్లాయప్ప, నాగ సుబ్బన్న, లక్ష్మీకాంతయ్య, కృష్ణయ్య, మునుస్వామి, సుబ్బరాయుడు, భరణి, వేణుగోపాల్, వల్లెపు శేసి,వల్లెపు లక్ష్మి,విష్ణువర్ధన్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండు ఆటోలు ఢీ..ఒకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - లింగాల : లింగాల మండలంలోని కర్ణపాపయపల్లె సమీపంలో ఆదివారం రెండు ఆటోలు ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా, మరో ఆటో డ్రైవర్‌కు స్వల్ప గాయాల య్యాయి. వివరాల్లోకి వెళితే పులివెందులకు చెందిన మునివిర చెనక్కాయల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆయన ఆదివారం బాపనపల్లెకు చెందిన భాష ఆటోలో అనంతపురం వెళ్లి చెనక్కాయలు లోడ్ చేసుకుని తిరిగి వస్తుండగా, కనుపాపల్లె సమీపంలో లింగాల వైపు నుంచి వస్తున్న మరో ఆటో అదుపుతప్పి వీరి ఆటోను ఢీకొ ట్టింది. ప్రమాదం అనంతరం రామాంజి ఆటోను ఘటనా స్థలంలో వదలి పరారైనట్లు స్థానికులు తెలిపారు.

పోలియోను సమూలంగా నిర్మూలిద్దాం - ఎమ్మెల్యే, చైర్మెన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సమాజంలో పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల వయస్సు లోపల ఉన్న ప్రతి బిడ్డకు మూడు పోలియో చుక్కలు వేసి పోలియో మహమ్మారిని సమూలంగా నిర్మూలిద్దాం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్‌టీడీపీనియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి, టీడీపీ యువ నాయకులు ముక్కా సాయివికాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కోడూరులో, ఓబులవారిపల్లి పల్లిలో ఎమ్మెల్యే, చైర్మెన్, పుల్లంపేట మండలంలోని టి కమ్మపల్లిలో, బలిజపల్లిలో సాయివికాస్ రెడ్డి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో తాతంశెట్టి నాగేంద్ర, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పగడాల వరలక్ష్మి, సర్పంచ్ కారుమంచి సంయుక్త, పగడాల చంద్రశేఖర్, వెంకటేష్,బత్తిన వేణు గోపాల్ రెడ్డి,మౌలా పఠాన్, కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, పోలి కృష్ణమనాయుడు పాల్గొన్నారు.

23న నియోజకవర్గం బంద్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23 న మంగళవారం నియోజకవర్గం బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జెఎసి నాయకులు పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్ పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని కోరారు.

చిన్నారులకు రక్షణ కవచం పోలియో చుక్కలు

విశాలాంధ-రామాపురం :చిన్నారులకు రక్షణ కవచం పోలియో చుక్కలని డిఐఓ ఉషశ్రీ అన్నారు. మండలంలోని బండపల్లి పంచాయతీ నందలూరు వాండ్ల పల్లెలోని హై రిస్క్ ఏరియా లోని బొగ్గుల బట్టీల వద్ద ఆదివారం చిన్నారులకు వైద్యాధికారి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఆమె చిన్నారులకుపోలియో చుక్కలు వేశారు.

వైకుంఠ ఏకాదశి కి మంత్రికి ఆహ్వానం

విశాలాంధ్ర -రామాపురం: ఈనెల 29న వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా రామపురం మండలం బండపల్లి సమీపంలోని కంబ రాన్ని గుట్టపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మహావిష్ణువు దేవాలయ ప్రాంతంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేత ఆదివారం కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులు బయారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేదవతి మహావిష్ణు ఆల ఇంచార్జ్ రెడ్డి బాబు గంగాధర్ బసిరెడ్డి శివారెడ్డి సాయి రాజారెడ్డి తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ యువ నాయకుడు మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నాల్గవ రోజు జరుగుతున్నటువంటి పల్లెబాట కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ తో కలిసి రాయచోటి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మంత్రి కుమారుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి కలిసి పాల్గొన్నారు. పాలెం గొల్లపల్లి గ్రామం, చిన్నపోతులవాండ్ల పల్లి, నడింపల్లి, ఎగువపల్లి, బురుజుపల్లి, హరిజనవాడ, మామిడిగారిపల్లి లో విస్తృతంగా పర్యటించారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, క్లస్టర్ ఇంచార్జ్ శంకారపు జయరాం, కోనంపేట సర్పంచ్ లక్ష్మినారాయణ, దప్పేపల్లి సర్పంచ్ కేశవులు, సింగల్ విండో అధ్యక్షులు దేవానంద్ రెడ్డి, యాగంటి పాపయ్య, టి.ఎన్.టి.యూ. నాయకులు వీరాంజనేయులు, బాబుల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, ఉమా, ధర్మరాజు, బోనాలధన, మల్లీ, శంకర్, సాయి, రవిశంకర్ రాయల్, డీలర్ అన్వర్, సయ్యద్ మసూద్, పకీరయ్య, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడుఓబులేసు, కావలి ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ గంగయ్య,హేమంత్, యోగంజుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసి ఔట్ సోర్సింగు ఉద్యోగులను ఆర్టీసీ కార్పొరేషన్ సంస్థలో కలపాలి : ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆర్టీసి ఔట్ సోర్సింగు ఉద్యోగులను ఆర్టీసీ కార్పొరేషన్ సంస్థలో కలపాలని ఏఐటీయూసీ నేతలు డిమాండ్ చేశారు.ఆదివారం కడప జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ భవనంలో ఆర్టీసి ఔట్ సోర్సింగ్ యూనియన్ జిల్లా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లాలో ఆర్టీసీలో అన్ని విభాగాలలో పని చేసే కార్మికులు అందరూ హాజరు అయ్యారు. ముఖ్య అతిధులు ఔట్సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాంజనేయులు,జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ అన్ని డిపోల కమిటీలతో జిల్లాల స్థాయి నాయకులతో సమావేశాన్ని కడప లో ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యాలయం వద్ద ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగ సుబ్బారెడ్డి,అవుట్సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాంజనేయులు, జోనల్ అధ్యక్షులు విజయ్ తదితర ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఔట్సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసి నందు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సమస్యలను విన్నవించారు. ప్రధానంగా ఆర్టీసిలో కాంట్రాక్టు వ్యవస్థ వలన రోజు రోజుకు కార్మికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, యాజమాన్యం లేబర్ డిపార్టుమెంటు నిర్ణయించిన జీతాలు రాష్ట్రమొత్తం మీద ఏ జిల్లాలో ఏ కార్మికుడికు అందుకొని పరిస్థితులుపై అధ్యయనం చేస్తూ, కాంట్రాక్ట్ వ్యవస్థను సమూలంగా రద్దు చేసి ప్రతి కార్మికుడికి యాజమాన్యం ద్వారా జీతాలు అందే విధంగా చేయాలని మొదలగు సమస్యల గురించి తెలిపారు. ప్రధానంగా ఆర్టీసిలో పనిచేస్తున్న సుమారు 8000 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు, ఈ కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి ఆర్టీసి మేనేజ్మెంటు ద్వారా డైరెక్టుగా బ్యాంకు అకౌంటు ద్వారా జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు ఏ విధంగా జీతభత్యాలు చెల్లిస్తున్నారో ఆదే విధంగా జీతభత్యాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . కార్పొరేషన్ ఎంప్లాయిస్ గా పరిగణించాలని, విధుల్లో వుండే కార్మికుడికి ప్రమాదవశాత్తు ఏమైనా ఇంజూరి అయితే స్థానిక ఆర్టీసీ డిస్పెన్సరి హాస్పటిల్‌లో వైద్యం అందేవిధంగా యాజ మాన్యం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. హైర్ బస్సు డ్రైవర్లు,ఆన్ కాల్ డ్రైవర్ కార్మికులందరికీ కూడా ఉద్యోగ భద్ర కల్పించాలి డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో లేబర్ చట్టాల ప్రకారం ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ వారికి రావల్సిన హక్కులపై రాష్ట్ర వ్యాప్త ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ ధర్నాలకు సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగ సుబ్బారెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ (పిటిడి) అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాంజనేయులు, జోనల్ అధ్యక్షులు విజయ్, శివశంకర్ కడప జిల్లా అధ్యక్షుడు విజయ్,జిల్లా సెక్రటరీ స్టీఫెన్ ఆంటోనీ, జిల్లా నాయకులు సోమశేఖర్ రెడ్డి,వెంకటేశు ,శంకర్,మహేశ్వర్ రెడ్డి,శ్రీనివాసులు, జోగినాథ్ రెడ్డి, హైరు అన్ కాల్ డ్రైవర్స్ యూనియన్ జిల్లా నాయకులు తిరుపాల్ నాయక్, భాషా, సుబ్బయ్య నాయకులు పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం :ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

విశాలాంధ్ర -మైలవరం : మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, రాష్ట్ర నేత గిరిధర్ రెడ్డి, పెద్దముడియం పరిశీలకులు జగదీశ్వర్ రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారంజమ్మల మడుగులోని పార్టీ కార్యాలయంలో మాజీ సీఎం జగన్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు.అనంతరం కన్నెలూరు లో జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షులు వల్లంబాయి హృషి కేశవ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని పర్యవేక్షించి విందు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, జగదీశ్వర్ రెడ్డి, హృషి కేశవ రెడ్డి మాట్లాడుతూ జగన్ తోనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు వాలంటర్ల ద్వారా అందజేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వాలంటర్లను తొలగించడం దారుణమన్నారు. ఈ సందర్భంగా జగన్ కు వైకాపా నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం వైకాపా నేతలు మోహన్ రెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ జనరల్ సెక్రటరీ వినయ్ కుమార్ రెడ్డి, పెద్దముడియం మండలం కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి, సింగం రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,కిషోర్ కుమార్ రెడ్డి, నక్కోనిపల్లె రంగారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి,కుళాయిప్ప,సుబ్బనరసయ్య, నడిపి సుబ్బారాయుడు, శివారెడ్డి భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆంధ్ర రాష్ట్రాన్ని పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర- పీలేరు :ఆంధ్ర రాష్ట్రాన్ని పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రముఖ తెలుగుదేశం నాయకులు కోటపల్లి బాబు రెడ్డి, పోలిశెట్టి సురేంద్ర అన్నారు. పీలేరులోనిఎల్లమంద క్రాస్ అంగన్వాడి సెంటర్ బండ వంక రావుల వారి గుడి సెంటర్ శ్రీనిధి కాంప్లెక్స్ క్రాస్ రోడ్ సెంటర్‌లో పీలేరు ప్రాంతీయ వైద్యశాల కమిటీ మెంబర్లతోకలసిచిన్నారులకు పోలియోచుక్కలువేశారు.ప్రతి ఒక్క కూటమి నాయకులు బాధ్యతగా వ్యవహరించి ప్రతి చిన్న పిల్లవాడికి పోలియో చుక్కలు వేసేలా చూడాలన్నారు. 21 న పోలియో చుక్కలు వేసుకోలేని పిల్లలు 22,23వ తేదీలలో వేసుకొనే వెసులుబాటు ఉందని దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ డాక్టర్ భార్గవి,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

'జ్ఞానం' అనే వెలుగు చూపిన వేమన పద్యాలు : లెక్కల కొండారెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : విద్యార్థుల విజ్ఞానానికి, ఉన్నత జీవన విధానానికి వేమన పద్యాలు ఔషధంలా పనిచేస్తాయని, మానవుని జ్ఞానమనే వెలుగు వైపు ప్రయాణింపజేస్తాయని కడప రెడ్డి సేవా సమితి ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి అన్నారు. ఈనెల ఏడవ తేదీన రెడ్డి సేవా సమితి వారు నిర్వహించిన వేమన పద్య పఠన పోటీల్లో ఎన్నికైన 32 మంది విద్యార్థులకు ఈరోజు ఉదయం 10 గంటలకు కడప రెడ్డి సేవా సమితి ప్రాంగణంలో తుది పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ మనిషి నిత్య జీవితంలో ఆచరించవలసిన ఉత్తమ జీవన విధానాన్ని వేమన తన పద్యాల్లో పొందుపరిచారని, ఈ పద్య పఠన పోటీల వల్ల విద్యార్థుల్లో మేధాశక్తి పెరుగుతుందని, వాళ్లు ఆ పద్యాల్లో ఉన్న మర్మాన్ని చేజిక్కించుకొని జీవితం లో తప్పకుండా ఆచరించగలరనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి 10000,8000,6000 ఇస్తున్నామని, 2000 చొప్పున 5 మందికి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నామన్నారు. వైఎస్ఆర్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా రెడ్డి సేవాసమితి వారు ప్రతి సంవత్సరం వేమన పద్య పఠన పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పద్య పఠన పోటీలకు డాక్టర్ జి వి సాయి ప్రసాద్, డాక్టర్ పొదిలి నాగరాజు, వై దామోదరమ్మ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఇందులో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలు ఎం శ్రీ వైష్ణవి, జి త్రిషిత, పీసీ లలిత్యా రెడ్డి సాధించగా, హిరణ్మయి కేవీ జస్మిత, గజ్జల లసుషారెడ్డి, పివి సుజ మౌక్తిక, మిథునల లకు ప్రోత్సాహక బహుమతులు లభించాయి. జనవరి నెలలో జరిగే వేమన జయంతి రోజున ఈ బహుమతులను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కడప రెడ్డి సేవా సమితి కోశాధికారి గుజ్జ ఆదినారాయణ రెడ్డి,గుర్రంపాటి వెంకటరెడ్డి, వనిపెంట రాఘవరెడ్డి, కొండా చెంచి రెడ్డి, బొమ్ము భూపాల్ రెడ్డి, శ్రీయపు రెడ్డి శివన్నారాయణ రెడ్డి, మద్దిక విశ్వనాథరెడ్డి, మద్దిక సుబ్బిరెడ్డి, లింగమదిన్నె మధుసూధన రెడ్డి, మాచిరాజు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండె చప్పుడు జగనన్న :వైసీపి యువనేత పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర- పీలేరు :రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పీలేరు మండల వైసీపీ శ్రేణులు పీలేరు పట్టణంలో పిఎల్ఆర్ ప్రాంగణంలో వైయస్సార్సీపి యువనేత పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి కుటుంబ సభ్యులందరూ కలిసికట్టుగా కృషి చేసి ఈ పీలేరు నియోజకవర్గంను వైసిపి తరఫున అభ్యర్థిని గెలిపించుకొనివైయస్ జగన్మోహన్ రెడ్డికి కానుక ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంభం సతీష్ కుమార్ రెడ్డి, జడ్పీటిసి సభ్యులు ఏటి రత్నశేఖర్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు షాకీర్,ఎంపీ ఉదయ్ కుమార్, వైసిపి నాయకులు మంచూరి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం అధికార ప్రతినిధి సుంకర చక్రధర్, టెలికాం బోర్డ్ మెంబర్ కాగిత ఆనంద్,రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ మహిత ఆనంద్, జాయింట్ సెక్రెటరీ హరిత, సపూర, మల్లీశ్వరి, రాజేశ్వరి, అరుణ, రాజ్యలక్ష్మి, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు,వార్డు మెంబర్లు, వివిధ స్థాయిల్లో పార్టీలో పదవులు పొందిన వారు పాల్గొన్నారు.

హార్సిలీహిల్స్‌లో మిట్స్ యూనివర్సిటీ ఎన్‌సిసి విద్యార్థుల ట్రెక్కింగ్

విశాలాంధ్ర-నిమ్మనపల్లె:మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ యెన్.సి.సి క్యాడెట్స్ స్థానిక హార్సిలీ హిల్స్‌లో ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందు లో బాగంగా యూనివర్సిటీలోని యెన్.సి.సి క్యాడెట్స్ ఉదయం హార్సిలీ హిల్స్ పైకి చేరుకున్నట్లు ఎన్.సి.సి లెఫ్టినెంట్ ఎన్ నవీన్ కుమార్ తెలిపారు. దేశ రక్షణ కొరకై అత్యవసర సమయాలలో ప్రతి ఒక్కరిని కాపాడుటకు వీలుగా క్యాడెట్స్ ట్రైనీ అయి ఉండేందుకు ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారని ఆయన అన్నారు. యూనివర్సిటీ ఎన్‌సిసి క్యాడెట్స్ సుమారు 100 మంది ఎంతో ఆసక్తిగా ఈ కార్యక్రమం పాల్గొన్నారని ఆయన అన్నారు. విద్యార్థులకు రోప్ హ్యాండ్లింగ్, హిల్ క్లైంబింగ్ మొదలైన వాటిపై శిక్షణను అందజేశామని ఉదయం 7 గంటలకు ప్రారంభించి 11 గంటలకు చేరుకున్నట్లు ఆయన అన్నారు. హిల్స్ లో క్యాడెట్స్‌కు సి సెరిటిఫికేట్, బి సర్టిఫికెట్ల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యెన్‌సిసి సుబేదార్ మేజర్ సంజు ఖడా, పర్మనెంట్ ఇన్స్ట్రక్టర్ హవల్దార్ డి ఎన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినంట్ కల్నల్ పి.లోగనాథన్, 35 ఆంధ్ర బెటాలియన్, చిత్తూర్ వారికి యెన్.సి.సి ఆఫీసర్ కెప్టెన్ ఎన్.నవీన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలు ..హర్ష ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-నిమ్మనపల్లె :మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మదనపల్లెలో ఘనంగా జరిగాయి. మదనపల్లె పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి (హర్ష) ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి వైఎస్ జగన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పేదలకు, ఆస్పత్రిలోని రోగులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, వైసీపీ మదనపల్లె నియోజకవర్గం సమన్వయ కర్త నిసార్ అహ్మద్, మున్సిపల్ చైర్మన్ మనూజ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడిగా ఆయన వారసత్వాన్ని పునికి పుచ్చుకొని, సంపాదించిన మంచి పేరును కొనసాగిస్తూ వైయస్ జగన్ తన ఐదేళ్ల పాలన కొనసాగించారన్నారు. నవరత్నాలను ప్రజల ముంగిటకే చేర్చి, లంచాలకు తావు లేకుండా ప్రతి పేదవాడి అకౌంట్లో డబ్బులు జమ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నూర్ అజాం, వైసిపి నాయకులు శ్రీనాథ్ రెడ్డి, కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్, సర్పంచ్ శరత్ రెడ్డి, సురేంద్ర, రఘునాథరెడ్డి, ఆవుల విశ్వనాథ్, పెద్ద సంఖ్యలో వైసీపి శ్రేణులు, పాల్గొన్నారు.

మడితాడు మురికినీరు, కాలువలు పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల పరిధిలోని బిడి తాడు పంచాయతీ కస్పాలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు పర్యటనలో భాగంగా టిడిపి నాయకులు మురికి నీరు మురికి కాలువలను శుభ్రం చేసి పరిష్కరించాలని సూచించారు ఈ సందర్భంగా వారు స్పందిస్తూ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు యూనియన్ భాష,మంత్రి శివారెడ్డి,రామచంద్ర యూసుఫ్, నూరుల్లా ఖాన్ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకానికి గాంధీ హంతకులు పేరు కొనసాగిస్తారా..ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి సూటి ప్రశ్న

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గాంధీనే చంపిన వారు ఆయన పేరును, ఆ పేరు మీద ఉన్న పథకాలను ఎలా కొనసాగనిస్తారు! బిజెపి ప్రభుత్వం అసలు స్వభావాన్ని నేడు బయటికి తెచ్చిందని, అందులో భాగమే ఈరోజు మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా రద్దు చేశారని, దీనివల్ల గ్రామీణ పేద ప్రజలకు మళ్లీ కరువు రోజులు దగ్గరపడ్డాయని, పేద ప్రజలకు తీరని నష్టం బిజెపి ప్రభుత్వం చేసిందని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2005లో యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిందని, 2006, 07లో 200 జిల్లాలలో ప్రారంభమై, 2008, 09 సం, దేశమంతా జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొని వచ్చి పేదల కరువును, ఆకలిని తీర్చిందన్నారు, 20 సంవత్సరాల తరువాత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దుచేసి, ఆ స్థానంలో, విబీ-జీ రామ్ జీ, (గ్యా రంటీ వికసిత్ భారత్ రోజ్ గర్ అజీవిక మిషన్) అనే పేరుతో కొత్త పథకాన్ని తీసుకురావడం శోచనీయమన్నారు. బిజెపి చేసిన ఈ కుట్రను రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 15 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా జాతాలు నిర్వహించి గ్రామీణ పేద ప్రజలకు ఈ విషయాలన్నిటిని తెలియపరుస్తామని, వారిలో చైతన్యాన్ని నింపుతామని, జనవరి 5వ తేదీన కడప కళాక్షేత్రం నందు వేల మందితో సభను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌సిపి నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, తస్లీమ్, ప్రతాపరెడ్డి, విజయ్, వెంకటేష్, గంగన్న, ముని రెడ్డి, పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు..

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : చిన్నారుల ఆరోగ్యం, ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కడప నగరం లోని కార్పొరేషన్ ఆఫీస్ దగ్గర ఉన్న హాస్పిటల్‌లో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెచిన్నారులను ఎత్తుకుని, ఆప్యాయంగా పలకరించి వారికి పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ రాకేష్ గారు, పాలకొండ టెంపుల్ చైర్మన్ రెడ్డయ్య యాదవ్, టీడీపీ నగర అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్, రిమ్స్ కమిటీ మెంబర్ అనూష్, ఆసుపత్రి సిబ్బంది, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ధ్యానంతో జీవితం ధన్యం

విశాలాంధ్ర- పీలేరు : అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా పీలేరులోని షీ యోగ విద్యాలయంలో సామూహిక ధ్యాన కార్యక్రమం నిర్వహించినట్లు షి సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి వి ఎస్ లక్ష్మి, న్యాయ సలహాదారు రాయల సుధాకర్ రాయలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రశాంతతకు ప్రపంచ శాంతికి ధ్యానమే మార్గమని ధ్యానం గురించి ప్రతి ఒక్కరూ వారి వారి అనుభవాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీలేరు పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ వారు ధ్యానం చేయించారు. ఈ కార్యక్రమంలో షీ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి వి ఎస్ లక్ష్మి న్యాయ సలహాదారు రాయల సుధాకర్ రాయలు పీలేరు పిరమిడ్ సొసైటీ అధ్యక్షులు రేవూరి సుధీర్, గుప్తా హాస్పిటల్ నుంచి డాక్టర్ మమతా లక్ష్మి శ్రీనివాస్,వి.ఎస్ఎన్ విద్యాసంస్థల నుండి వడ్లమూడి మాధవి పగడాల శోభ రాణి ,చిన్నారి హాస్పిటల్స్ చంద్రశేఖర్ కోటేశ్వరి, యోగసాధకులు పాల్గొన్నారు.

రెండుపోలియోచుక్కలునిండుప్రాణాలు :టీడీపీ పాత బస్టాండ్ క్లస్టర్ షేక్ ఇస్మాయిల్

విశాలాంధ్ర- పీలేరు : రెండుపోలియో చుక్కలునిండుప్రాణాలనిపీలేరుటీడీపీ పాత బస్టాండ్ క్లస్టర్ షేక్ ఇస్మాయిల్ అన్నారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ ఐదేళ్ల లోపు చిన్నారులు అందరికీ పోలియో రహిత భవిష్యత్తు అందించడమే రాష్ట్రప్రభుత్వం లక్ష్యమని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గం శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి కూటమి శ్రేణులు వైద్య సిబ్బంది సమ్మేదిత అధికారుల వద్ద కార్యక్రమం చేపట్టారు.అందులో భాగంగా పీలేరు పట్టణంలో పాత బస్టాండ్ జడ్పీ హైస్కూల్ (మెయిన్)లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఎక్స్ ఎస్ పి టి సి షేక్ షౌకత్ అలీ, కో- క్లస్టర్ షేక్ మహబూబ్ బాషా, టర్నింగ్ చంద్రారెడ్డి, విజయ్ మహేష్ శెట్టి, షేక్ మొహమ్మద్ సాబీల్, వైద్య సిబ్బంది, డాక్టర్ సరస్వతి,డాక్టర్ రాధా మాధవి, డాక్టర్ సుబ్రమణ్యం, చిన్నప్ప, ఆరోగ్య కార్యకర్త ద్రాక్షాయణి, శివ ప్రసాద్,మనోహర్, నందిని, శ్రీదేవి, వీర కుమారి, తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా తమ నేత పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కీ నూతన జిల్లాగా ఏర్పాటు అవుతున్న మదనపల్లి జిల్లాలో కిషోర్ కుమార్ రెడ్డికి మంత్రి పదవి దక్కాలని ఆయన ఆకాంక్షించారు.

గాలివీడులో 2967 మంది పిల్లలకు పోలియో డ్రాప్స్

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని గాలివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శనివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో మొత్తం 2967 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసి 95 శాతం పూర్తి చేశామని వైద్యాధికారులు తెలిపారు. పోలియో రహిత సమాజం లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని పేర్కొన్నారు. మిగిలిన పిల్లలకు కూడా గుర్తించి చుక్కలు వేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, కార్యక్రమానికి సహకరించాలని ఆరోగ్య శాఖ సిబ్బంది కోరారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు పల్స్ పోలియో

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలోని జీరో నుండి ఐదు సంవత్సరాల చిన్నారులకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని రెండు చుక్కలు నిండు జీవితాని తో చిన్నారులు వ్యాధులకు దూరంగా ఉండే విధంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా ఐదు రూట్లు 46 బూతుల ద్వారా చిన్నారులకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారని వైద్యాధికారి సంపత్ కుమార్ పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈరోజు 85%, 3,30 మంది చిన్నారులకు పల్స్ పోలియో డ్రాప్స్ ను వేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి స్టేట్ మెడికల్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న ప్రత్యేకంగా పాల్గొన్నారు అదేవిధంగా వాళ్ళు గ్రామాలలో ప్రజాప్రతినిధులు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, చిలేకాం పల్లె వీరనారాయణరెడ్డి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి చేతుల మీదుగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎంహెచ్ఓ సాంబశివారెడ్డి హెల్త్ సూపర్వైజర్, పుష్ప రాజ్ ఆశకార్యకర్తల సూపర్వైజర్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వై.ఎస్ జగన్ జన్మదిన వేడుక..

విశాలాంధ్ర -ఎర్రగుంట్ల : వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 53వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నాయి. తొలుత జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి వైఎస్ జగన్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు ఇచ్చారు. నాలుగు రోడ్ల సర్కిల్ లో వైసిపి జెండాలు రెపరెపలాడాయి. ఉదయమే పెద్ద ఎత్తున ఆ పార్టీ శ్రేణులు కూడలి వద్దకు చేరుకొని కరచాలనం చేసుకుంటూ కనిపించారు. తదనంతరం వారు స్థానిక రైల్వే గేటు సమీపంలోని నిరాశ్రయుల ఆశ్రమం వద్దకు చేరుకొని అక్కడి అనాధలకు దుప్పట్లు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 5 వ వార్డు కౌన్సిలర్, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ తుంగ వెంకటరామిరెడ్డి, జెడ్ పి టి సి సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు తమ్మిశెట్టి బాలయ్య, పట్టణ అధ్యక్షులు జయరామకృష్ణారెడ్డి, 6 వ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డి, పెద్ద నపాడు సర్పంచ్ మార్తల సాంబశివారెడ్డితో పాటు నాయకులు జక్కు చిన్న కృష్ణారెడ్డి, నిడి జువ్వి రాజారెడ్డి, సత్తార్, కోడూరు జగన్ మోహన్ రెడ్డి, జువారి రమణారెడ్డి, సంజీవరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం- ఏఎంసి చైర్మన్ పురం రామమూర్తి

విశాలాంధ్ర- పీలేరు :ఐదేళ్ల లోపు చిన్నారులందరికి పోలియో రహిత భవిష్యత్తు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఏఎంసి చైర్మన్ పురం రామమూర్తి అన్నారు.పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి కూటమి శ్రేణులు, వైద్య సిబ్బంది సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపదికనగా కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా పీలేరు పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి బండ్ల వంక రాములవారి గుడి దగ్గర చైర్మన్ పురం రామ్మూర్తి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, వైద్య సిబ్బంది కుసుమ, అంగన్వాడి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లా వైసీపి జిల్లా లీగల్ సెల్ కార్యదర్శిగా గుండ్లూరు సదాశివకుమార్

విశాలాంధ్ర- పీలేరు :అన్నమయ్య జిల్లా వైసీపీ జిల్లా లీగల్ సెల్ కార్యదర్శిగా గుండ్లూరు సదాశివ కుమార్ నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సదాశివ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ అన్నమయ్య మదనపల్లి జిల్లాలో వైసీపీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానన్నారు. గతంలో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా సుమారు పది సంవత్సరాలు కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా లీగల్ సెల్ కార్యదర్శిగా పదవి రావడానికి కృషిచేసిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట్ మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

జగన్ జన్మదిన వేడుకల్లో అన్నదానాలు, బెడ్‌షీట్లుపంపిణీ

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలోని ఐదు రెట్లు కోడలు నందు భారీగా జన నీరాజనం వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ చైర్మన్ మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి వైసీపీ మండల అధ్యక్షుడు, మేకల రత్నకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచారాలు మేళతాళాలతో జననేతకు జన్మదిన వేడుకలను నిర్వహించారు అన్నదాన కార్యక్రమాలు చేపట్టి చలికాలం ఉద్దేశించి నిరుపేదలకు బెడ్ షీట్లు టవాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు, ఎత్తుపు సుబ్బారెడ్డి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ యువ జన నాయకులు భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి పసుపులేటి వెంకటేష్ ఎల్లటూరి శివారెడ్డి జోగయ్య సోమయ్య బండి సుబ్బరాజు వైసిపి సర్పంచులు రాళ్ల పాటి అమీర్ భాష లక్ష్మీదేవి అనంతరెడ్డి రామసుబ్బారెడ్డి శీలం పెద్దిరెడ్డి బిజీ వేముల మోహన్ రెడ్డి మన్యం శంకర్ రెడ్డి, నిత్య పూజా రెడ్డి గోడ్లవీటి సుబ్రహ్మణ్యం శీలం రామ గురివిరెడ్డి ఉమాపతి భాస్కర్ రెడ్డి రమణారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి దుగ్గిరెడ్డి రాజా నాయుడు, కొనకొండు నరసింహులు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వైసీపీనాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పెద్దమండెం : ఆదివారం ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. మాజీ ఎంపీపీ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దమండెం కంచర్ల తుర్కపల్లి లో బర్త్ డే సందర్భంగా కేకులను కట్ చేసి పంచిపెట్టారు. కల్చర్ల పంచాయతీలో బర్తే ముగించుకుని అన్నదానంఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సాయి జ్యువెలర్స్ చైర్మన్ మధుకురాచారి ముస్లిం మైనార్టీ నాయకుడు అమీన్, మండల వైసీపీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

నిబద్ధత గల వ్యక్తి దస్తగిర్ సాహెబ్-ఎమ్మెల్యే వరద



విశాలాంధ్ర-పొద్దుటూరు: మంచి మనస్తత్వం, నీతి, నిజాయితీ, నిబద్ధత గల వ్యక్తి దస్తగిర్ సాహెబ్ అని ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజు రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎస్.బి మెమోరియల్ స్కూల్ ఆవరణంలో కీ.శే దస్తగిర్ సాహెబ్ దశమ వర్ధంతి సందర్భంగా దస్తగిర్ సాహెబ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి మాట్లాడుతూ దస్తగిరి సాహెబ్ తనకు పరిచయం అయినప్పటి నుంచి భావాజాలం ఉన్నప్పటికీ అన్ని విషయాల పట్ల క్షుణంగా తెలుసుకుని సమాజంలో మంచి గుర్తింపు పొందారన్నారు. ఒక పక్క బంగారు వ్యాపారం మరో పక్క కుటుంబం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపటంతోనే వారి కుమారులు ఉన్నత స్థితిలో స్థిరపడ్డారన్నారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఎస్.బి మెమోరియల్ స్కూల్ స్థాపించి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. తాను ఎన్నికలలో పోటీ చేసేటప్పుడు దస్తగిరి సాహెబ్ ఎంతో సహకారం అందించారన్నారు. తనకు తండ్రితో సమానం లాంటి వ్యక్తి అని కొనియాడారు. మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి మాట్లాడుతూ దస్తగిర్ సాహెబ్ వ్యాపారం కుటుంబ పోషణతో పాటు ఎన్నో కవితలు రాశారని, ఆయా కవితలు సమాజంలో ఎంతో మార్పును తీసుకొచ్చే విధంగా ఉండేవన్నారు. బంగారు పని వాళ్ళతో మమేకమై వారిలో వామపక్ష భావాలను పెంచడమే కాకుండా, వృత్తిపట్ల అంకిత భావాన్ని పెంచారన్నారు. రిటైర్డ్ జడ్జి ఇస్మాయిల్ మాట్లాడుతూ 1983లో వరదరాజుల రెడ్డి సింహం గుర్తులు, సమితి ప్రెసిడెంట్ గా పోటీ చేసినప్పుడు సిపిఐ నాయకులు చౌడం బాలయ్యతో పాటు ప్రచారం చేశారని పేర్కొన్నారు. అనంతరం టిడిపి తరఫున పోటీ చేసిన వరదరాజుల రెడ్డి వెంట నడిచామని తెలిపారు. దస్తగిర్ సాహెబ్ కుటుంబం ఎప్పటికి వరదరాజు రెడ్డి వెంటే ఉంటామన్నారు.

మన దస్తు పుస్తకావిష్కరణ : దస్తగిర్ సాహెబ్ జీవితం, వ్యక్తిత్వంపై 'మన దస్తు' పుస్తకావిష్కరణను ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డిలు తదితరులు పుస్తకాన్నిఆవిష్కరించారు.అడ్వకేట్ ఆర్.వి శేషయ్య, డాక్టర్ వరలక్ష్మి, పద్మలత, అడ్వకేట్ లావణ్య, ఎస్ ఆర్ఐటి కళాశాల కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, గీతాంజలి హైస్కూల్ కరస్పాండెంట్ శివ రామిరెడ్డి, గౌతమ్ స్కూల్ కరస్పాండెంట్ సుధీర్ నాయుడు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కష్టపడే తత్వం భూపేష్ ది.. :సింగిల్ విండో అధ్యక్షులు మల్లు గోపాల్

విశాలాంధ్ర - ఎర్రగుంట్ల : టీడీపీ కడప పార్లమెంటు అధ్యక్షులుగా జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్ చార్జీ భూపేష్ రెడ్డి నియమితులు కావడం తమకు సంతోషంగా ఉందని సున్నపురాళ్లపల్లె సింగిల్ విండో అధ్యక్షులు మల్లు గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ అంకిత భావం, నిబద్ధత, క్రమశిక్షణ, కష్టపడే తత్వం కలిగిన వ్యక్తి భూపేష్ అని గుర్తు చేశారు. భూపేష్ రెడ్డి నాయకత్వంలో టిడిపి మరింత బలోపేతం అవుతుందని గోపాల్ అన్నారు. భవిష్యత్తులో భూపేష్ రాజకీయంగా ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో నిమగ్నం కావాలని గోపాల్ ఆకాంక్షించారు.

ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -కలికిరి : కలికిరి మండలం మరుకుంటపల్లి పాత హరిజనవాడలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి హరి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అభివృద్ధి చెందాలంటే జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రమేష్ కుమార్ రెడ్డి రత్న శేఖర్ రెడ్డి సతీష్ కుమార్ రెడ్డి రాహుల్ రెడ్డి శివాజీ సహదేవయ్య రామకృష్ణ గిరి సందీప్ హరి విజయ్ రహిమాన్ శ్రీను చంద్ర కృష్ణ అందరూ పాల్గొన్నారు.

సోంపల్లిలో పల్స్ పోలియో కార్యక్రమం

విశాలాంధ్ర -ములకలచెరువు :సోంపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. గ్రామంలోని ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. 0-5 ఏళ్ల వయస్సు గల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడి సురేష్,కెవి రమణ, ఎంపీటీసీ వెంకట సిద్దయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాల రాము, రఫీ,షఫీ,అమానుల్లా, ఆర్ బయన్న, గోవిందు, మల్లికార్జున, మునిస్వామి, ఏఎన్ఎం, బాబ్జాన్, సిహెచ్ గౌసియా, సున్ని అంజనమ్మ హాజరయ్యారు.

తంబళ్లపల్లిలో జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -మొలకలచెరువు :తంబళ్లపల్లి మండల వ్యాప్తంగా మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలను వైసీపీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు.వైసిపి కూడలిలో ఎంపీపీ శ్యామల కోటిరెడ్డి ఆధ్వర్యంలో దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాణసంచా పేలుస్తూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రజలకు బిరియాని, ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు,పండ్లు,పాలు పంపిణీ చేశారు.

తంబళ్లపల్లిలో టిడిపిని నడిపించేది ఎవరు?

విశాలాంధ్ర -ములకలచెరువు : తంబళ్లపల్లిలో టిడిపి పరిస్థితి అగమ్యాగోచరంగా ఉంది. నియోజకవర్గ ఇన్చార్జ్ లేకపోవడంతో మండల కమిటీలు ఏర్పాటు కాక నాయకుల్లో వర్గ భేదాలు పెరుగుతున్నాయి. స్థానికంగా బలంగా ఉన్న వైసీపీని ఎదుర్కోవాలంటే టిడిపికి పెద్ద సవాలే. టిడిపిలో వర్గ భేదాలను పోగొట్టి అందరినీ ఏకతాటిపై తెచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రకాలుగా పార్టీని నడిపించే నేతను మండల అధ్యక్షుడిగా నియమించాలని నాయకులు కోరుతున్నారు.

ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గాలివీడు: మాజీ ముఖ్యమంత్రి జననేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గాలివీడు మండలంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలను నిర్వహించిన వైస్సార్సీపీ అభిమానులు తమ ప్రియతమ నాయకుడికి జేజేలు పలుకుతూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో వైస్సార్సీపీ నేతలు జన్మదిన వేడుకల్లో పాల్గొని ప్రతీ గ్రామంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మండలంలోని వైస్సార్ కుటుంబ సభ్యులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గాలివీడులో డిసెంబర్ 25న హిందూ సమ్మేళనం

విశాలాంధ్ర-గాలివీడు: హిందూ సమాజంలో ఐక్యతను బలపరచడం, ధర్మ-సంస్కృతి పరిరక్షణకు నూతన ఉత్సాహం కల్పించడం లక్ష్యంగా డిసెంబర్ 25 న హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు హిందూ సమ్మేళన సమితి వెల్లడించింది. గాలివీడు పట్టణం గేటు సమీపంలోని రామాలయం వద్ద గురువారం ఈ కార్యక్రమం జరగనుందని సమితి నాయకులు తెలిపారు. హిందూ ధర్మ విలువలు, సంప్రదాయాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించడం, యువతలో ధార్మిక చైతన్యాన్ని పెంచడం ఈ సమ్మేళనం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమలు,ధార్మిక, సామాజిక అంశాలపై ప్రముఖుల ప్రసంగాలు ఉండనున్నాయని,హిందూ సమాజ ఐక్యత,సంస్కృతి పరిరక్షణపై బలమైన సందేశం అందించనున్నట్లు వెల్లడించారు. మండలంలోని అన్ని వర్గాల హిందువులు,యువత, మహిళలు, మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నందలూరు: రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు మరే ముఖ్యమంత్రి ప్రవేశపెట్టని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సంక్షేమ మంటే గుర్తొచ్చేలా జగనన్న పేదల గుండెల్లో గూడు కట్టుకున్నారని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నందలూరు బస్టాండ్ కూడలిలోని వైయస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమం త్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కన్వీనర్ సిద్ధవరం గోపిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు పల్లె మాధవి, వైఎస్ఆర్సిపి నాయకులు గొబ్బిళ్ళ త్రినాధ్, గీతాల నరసింహారెడ్డి, అక్కిరెడ్డి మోహన్ రెడ్డి, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి,నడివీధి సుధాకర్,అజీజ్, సోమిశెట్టి ప్రభాకర్, బయన బోయిన భాస్కర్ యాదవ్, గుణ యాదవ్, షేక్ షావల్లి, ఉప సర్పంచ్ ఇబ్బు, అరిగే నాని, నాగసుబ్బయ్య, మోడపోతుల సుధాకర్, మధు రాజు, కాకి చంద్ర, గ్రీష్మంత్ రెడ్డి, పుత్త శంకర్, ముమ్మడిశెట్టి సుధాకర్, బ్యాంకు నారాయణ, అఖిల్, ఏలూమలై, ఎముక దుర్గయ్య, గుండు గోపాల్ రెడ్డి, వాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - లింగాల : మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదిన వేడుకలు లింగాల గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు మండల కన్వీనర్ బాబూరెడ్డి తెలిపారు. రచ్చబండ అనంతరం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. పులివెందుల వైఎస్సార్సిపి నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు సొరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు, వికలాంగులకు, వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల యూత్ కన్వీనర్ అలవలపాటి మనోహర్ రెడ్డి, మల్లికేశ్వర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు అలవలపాటి శ్రీనివాసులు రెడ్డి, లింగాల సర్పంచ్ జులువాకర్,మండల యూత్ నాయకుడు అలవలపాటి విజయ్ కుమార్ రెడ్డి లతోపాటు మండల, గ్రామ స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

విశాలాంధ్ర - లింగాల : మండలంలో ఆదివారం ఇంటెన్సివ్ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్టు మండల వైద్యాధికారి డాక్టర్ ప్రసన్న కుమార్ తెలిపారు. లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మొత్తం 32 బృందాలను ఏర్పాటు చేసి, 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండల వ్యాప్తంగా 3,598 మంది చిన్నారులు ఉండగా, ఈరోజు 3,507 మంది చిన్నారులకు పోలియో చుక్కలు అందించారు. మిగిలిన చిన్నారులకు ఈ నెల 22, 23 తేదీల్లో డోర్ టు డోర్ సర్వే నిర్వహించి పోలియో చుక్కలు వేయనున్నట్లు ఆయన తెలిపారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

విజయవంతంగా స్కౌట్ మాస్టర్ శిక్షణ పూర్తి

విశాలాంధ్ర-కడప వైవీయూ : గత వారం రోజుల నుంచి భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ప్రధాన శిక్షణా కేంద్రంలో జిల్లా చీఫ్ కమీషనర్ డాక్టర్ షేక్ శంషుద్దీన్ ఆదేశాల మేరకు ఎల్.ఓ.సి డాక్టర్ కమల కన్నన్, శివ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో బేసిక్, అడ్వాన్స్ కోర్సు ను నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుంచి, కళాశాలల నుంచి దాదాపు ఎనభై మంది పాల్గొన్నారు. ఎల్.ఓ సిల ఆధ్వర్యంలో వివిధ అంశాలు, స్టార్ గెజింగ్, ఫస్ట్ ఎయిడ్, మ్యాపింగ్, హైక్, పట్ల పలు విషయాలు తెలుసుకున్నారు. అనంతరం ప్రతి ఒక్క అంశంపై పూర్తి స్థాయిలో చర్చించి ప్రతి ఒక్క పాఠశాల లో యూనిట్ ప్రారంభించడానికి సిద్ధమయ్యారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ వెంకట సుబ్బయ్య, కోశాధికారి శివ శంకర్ రెడ్డి, సహాయ సిబ్బంది శివ ప్రసాద్, అమర్నాథ్ బాబు, సగినాల అహమ్మద్, రాజేష్, బాల సుందరం, మహేశ్వర రెడ్డి, పాల్గొని శిక్షణను విజయవంతం చేశారు.

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - వల్లూరు : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం వల్లూరులో ఘనంగా నిర్వహించారు. మాజీ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. జగన్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఎవరో చేయని విధంగా సుపరిపాలన అందించిన ఘనత జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. తన ఐదేళ్ల పాలనలో ప్రజల జీవితాల్లో వెలుగులు చూసామన్నారు. మళ్లీ ప్రజలు జగన్ మోహన్ రెడ్డి పరిపాలన కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుర్రంపాటి వెంకటసుబ్బారెడ్డి, గోటూరు ఎంపీటీసీ సోమల రామకృష్ణారెడ్డి, గుర్రంపాటి విశ్వనాథరెడ్డి, గుండ్లూరు నాగ సుబ్బారెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భూపేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ బ్యాంక్ చైర్మన్

విశాలాంధ్ర-అట్లూరు : జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భూపేష్ రెడ్డికి కడప జిల్లా పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా నియామకమైన సందర్భంగా ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ భూపేష్ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నతికి చేరుకొని ప్రజాసేవకు కంకణబద్ధులై పనిచేస్తారని వారు ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. అంకిత భావం, నిబద్ధత, క్రమశిక్షణ, కార్యకర్తలకు అండగా ఉండే నైజం కలిగిన భూపేష్కు ఈ పదవి అప్పజెప్పడం పార్టీలో శ్రమించే వారికి ప్రాధాన్యత లభిస్తుందనడానికి ఇదే తార్కానమని వారు గుర్తు చేశారు. అలాగే కడప జిల్లా అభివృద్ధితోపాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను అన్ని విధాల అభివృద్ధి చేయాలని రాబోయే రోజుల్లో మరెన్నో పదవులను అలంకరించాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలియజేశారు.

ఐదు సంవత్సరాలలోపు పిల్లలు పోలియో చుక్కలు వేయించుకోవాలి

విశాలాంధ్ర - వేముల : వేముల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారధి రెడ్డి గారులిపిల్లల కు పల్స్ పోలియో చుక్కలువేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కోసం ప్రతి బిడ్డ నిండు జీవితానికి రెండు చుక్కల పోలియో వ్యాక్సినేషన్ వేయించాలి అని తల్లిదండ్రులకి సూచించారు. ఈ కార్యక్రమంలో వేముల మండల వైద్య అధికారిని డాక్టర్ శరణ్య వైద్య సిబ్బంది తెలుగు దేశం నాయకులు ఓబుల్ రెడ్డి యాదవ్ తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

త్యాగాలతో పునీతనమైన పార్టీ సిపిఐ

శత వార్షికోత్సవ వారోత్సవాల సిపిఐ జెండా ఆవిష్కరణలో జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడపరూరల్ : దేశ రాజకీయాలలో కమ్యూనిస్టు ఉద్యమం నిర్వహించిన పాత్ర గర్వించదగినదని, దోపిడీ ఉన్నంతవరకు మరో వందేళ్లయిన కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వందేళ్ళ వార్షికోత్సవ వారోత్సవాలు కడప నగరం మృత్యుంజయ కుంటలో ప్రారంభమైనాయి. సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర సిపిఐ జెండా ఆవిష్కరణ చేపట్టారు. సిపిఐ వందేళ్ళ వార్షికోత్సవ కేక్ను సీనియర్ నాయకులు జయరామయ్య కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా గాలి చంద్ర మాట్లాడుతూ 1925, డిసెంబర్ 26 ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ఆవిర్భవించిన సిపిఐ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ సిపిఐ నేనన్నారు. దేశంలో వందేళ్ళ చరిత్ర కలిగిన పార్టీలు కాంగ్రెస్, సిపిఐ మాత్రమేనన్నారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి మతం పేరుతో కులం పేరుతో భాష పేరుతో భావం పేరుతో దేశ నాయకుల పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతూ ఎన్డీఏ ప్రభుత్వం పబ్బం గడుపుతున్నదని ఆరోపించారు. రాష్ట్ర విభజన హామీలను, నిధుల కేటాయింపులను, సెయిల్ ప్రభుత్వ రంగ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు మోడీ ప్రభుత్వం మోకాలడ్డడం రాష్ట్రంలోని ప్రభుత్వాలు వంత పాడటం దారుణమన్నారు. 2026 జనవరి 18న ఖమ్మంలో జరిగే జాతీయస్థాయి సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవా లను విజయవంతం చేయాలన్నారు. సిపిఐ వందేళ్ళ వేడుక సందర్భంగా సీనియర్ నాయకులు జయరామయ్య ను శాలువా కప్పి పూలదండ వేసి కమ్యూ నిస్టు పార్టీకి చేసిన వారి సేవలను గుర్తు చేసుకుంటూ సన్మానించారు.సిపిఐ మృత్యుంజయ కుంట శాఖ కార్యదర్శి వద్ల భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ, సహాయ కార్యదర్శి శంకర్ నాయక్, నగర కార్యవర్గ సభ్యులు బ్రహ్మం, మల్లికార్జున, సుబ్బరాయుడు, భీమరాజు, గద్దం శీను, చంద్ర, శివతేజ,భాగ్యమ్మ, పెంచలమ్మ, మల్లీశ్వరి, వెంకటమ్మ, రాకేష్, పాండువర్మ, ఉమాదేవి, జయలక్ష్మి, గంగమ్మ, లక్ష్మీదేవి, సుకన్య, రాజమ్మ పాల్గొన్నారు.

నేటి యువతరానికి జగన్ ఆదర్శం

- అధికారం కోసం అబద్ధాలాడే తత్వం కాదు - కష్టపడే మనస్తత్వం -ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: నేటి యువతరానికి వైసీపీ అధినేత జగన్ ఆదర్శమని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి స్పష్టీకరించారు. పట్టణ పరిధిలోని భాకరాపురంలో ఆదివారం వైయస్సార్ ఆడిటోరియంలో జగన్ జన్మదినం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ అధికారం కోసం ఆరాటపడే తత్వం కాదని కష్టపడే మనస్తత్వం అని జగన్ ను ప్రశంసించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వైదొలిగిన తర్వాత అనేక కష్టాలను జగన్ ఎదుర్కున్నారన్నారు. 16 నెలల పాటు జైలు జీవితం కూడా గడిపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వైసీపీని స్థాపించిన తర్వాత ఎంతో కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో దాదాపు 65 శాతం వరకు వాటర్ గ్రిడ్ పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. కానీ చంద్రబాబు మాత్రం వాటర్ గ్రిడ్ పనులు తన హయాంలోనే మొదలు పెట్టామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కనీసం వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన వాటర్ గ్రేడ్ పనులు కూటమి సర్కార్ పూర్తి చేస్తుందో లేదో అర్థం కాలేదన్నారు. అలాగే గండికోట ప్రాజెక్ట్ నిర్మాణం అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సుమారు 90 శాతం వరకు పనులు పూర్తయ్యాయన్నారు. చిత్రావతి, పైడిపాలెం ప్రాజెక్టుకు వైయస్ రాజశేఖర్ రెడ్డి కృష్ణా జలాలను రప్పిస్తే ఇది కూడా చంద్రబాబు రాజకీయం చేశారన్నారు. తన హయాంలోనే ఆ రెండు ప్రాజెక్టులకు కృష్ణా జలాలను తెప్పించానని చంద్రబాబు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. కేవలం రంగులు మార్చి తన హయాంలోనే జరిగాయని చెప్పుకోవడం చంద్రబాబుకు బాగా అలవాటైపోయిందన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఏమి చేశారన్నది ప్రజలకు తెలుసు అన్నారు. దేశ విదేశాలలో కూడా జగన్ బర్త్ డే జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. చంద్రబాబు పాలనలో విసిగివేసారిన ప్రజలు జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో కనిపిస్తోందన్నారు. ప్రజల ఆకాంక్ష తప్పక నెరవేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను కాపాడుకుందాం: ఎస్టీయు

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను కాపాడుకునే తరుణం ఆసన్నమైందని ప్రాతినిధ్యాల ద్వారా ఉద్యమాల ద్వారా ప్రభుత్వ బడులను కాపాడుకుందామని ఎస్టియు కడప జిల్లా శాఖ అధ్యక్షుడు సంగమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం వేంపల్లి లోని ఎస్టియు కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యా రంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రభుత్వ పాఠశాల విద్యారంగాన్ని బలహీనపరుస్తున్నాయని కార్పొరేట్ వ్యవస్థను ప్రోత్సహించే విధంగా ఉన్నాయని ఉచిత విద్య నుంచి భవిష్యత్తులో ప్రభుత్వాల వైదొలిగేలా కనబడుతోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి అమలు చేస్తున్న పథకాలు చూస్తుంటే ప్రపంచ బ్యాంక్ షరతులకు లోబడి కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమాలు ఈ దేశంలో రాష్ట్రంలో కూడా అమలు కావాలంటే నూతన విద్యా విధానము ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి విపరీతమైన బోధనేతర కార్యక్రమాలను పాఠశాల విద్యలో అమలు చేస్తున్నారని సంగమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.సాల్ట్ పథకం అమలు ద్వారా ఉపాధ్యాయుడు స్వేచ్ఛగా బోధించే హక్కును కోల్పోయారని, సిలబస్ కు సంబంధంలేని ప్రశ్నాపత్రాల ద్వారా మూల్యాంకన విధానాన్ని అపహాస్యం చేస్తున్నారని ప్రతి నెల ఒక బోధనేతర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి బోధనకు ఆటంకం కల్పిస్తున్నారని ఒక విద్యా సంవత్సరం మధ్యలో కొత్త కార్యక్రమాలు అమలు వల్ల విషయ పరిజ్ఞానాన్ని సంపూర్ణంగా విద్యార్థికి అందజేయలేని పరిస్థితికి ఉపాధ్యాయుడు చేరుకుంటున్నాడని తీవ్ర ఆవేదనలో ఒత్తిడిలో ఈరోజు ఆంధ్రప్రదేశ్లోని ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. ఇలాగే పరిస్థితి కొనసాగితే బడుగు బలహీన వర్గాల పిల్లలకు నష్టం చేసిన వాళ్ళం అవుతాం కాబట్టి సరైన ప్రాతినిధ్యాల ద్వారా ఉద్యమాల ద్వారా ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను ఉపాధ్యాయులుగా మనమంతా సంఘటితంగా కాపాడుకోవాల్సిన తరుణం అసన్నమైందని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు రాష్ట్ర కౌన్సిలర్ శివారెడ్డి, రీజియన్ కన్వీనర్ ప్రతాపరెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి డి సి గోవిందు భాస్కర్ రెడ్డి, చక్రాయపేట నాయకులు అశోక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లక్ష్మీనరసింహ తదితర నాయకులు పాల్గొన్నారు.

పోలియో రహిత రాష్ట్రంగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

రెండు పోలియో చుక్కలతో పిల్లల అంగవైకల్యాన్ని నిర్మూలిద్దాం: టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు

విశాలాంధ్ర - సుండుపల్లె : పోలియో రహిత రాష్ట్రంగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రెండు పోలియో చుక్కలతో అంగవైకల్యాన్ని రాకుండా చేయడమే ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆరోగ్య,కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లు రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఆదివారం మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆరోగ్య వైద్యులు ఉదయం మండల కేంద్రంలోని రవి కూలింగ్ షాప్ దగ్గర చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఐదు సంవత్సరాల లోపు వయస్సున్న పిల్లలందరికీ టీకాలు వేయించడం వల్ల చిన్నారులకు రక్షణ కవచంలా పనిచేస్తాయని చిన్నారులకు సంపూర్ణ రక్షణ,శాశ్వత అంగవైకల్యాన్ని నివారించే రోగనిరోధక శక్తిగా ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు రుబీనా, తెలుగుదేశం పార్టీ నాయకులు మంత్రి శివారెడ్డి,యూనియన్ భాష,చెన్నం శెట్టి వెంకటరమణ,పురం భాస్కర, అంజి,నగేష్,తోట రవీంద్ర, రామచంద్ర,రెడ్డిచర్ల సిద్దయ్య, మునిస్వామి,ఆరోగ్య సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియో విజయవంతం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆరోగ్య సంక్షేమ ఆధ్వర్యలో ఏర్పాటు చేసిన శిబిరాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో...

మండల పరిధిలోని ఎర్రబల్లి హరిజనవాడలో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిమూర్తి శ్రీరాములు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆయన మాట్లాడుతూ పోలియో వ్యాధిని నిరోధించడానికి అత్యంత సురక్షితమైన ప్రభావంతమైన మార్గము పోలియో చుక్కలు వేయించడం ఈ చుక్కల వల్ల శరీరం పోలియో వైరస్‌తో పోరాడి యాంటీ బాడీలను ఉత్పత్తి చేస్తుందన్నారు. ప్రపంచ పోలియో దినోత్సవం ప్రపంచం మొత్తం పోలియో వ్యాధిని కూటమి ప్రభుత్వం నిర్మించడానికి చేస్తున్న ప్రయత్నాలను గుర్తించడానికి ప్రతి సంవత్సరం అక్టోబర్ 24, డిసెంబర్ 21 ప్రపంచం పోలియో దినోత్సవం జరుపుకుంటారన్నారు. కార్యక్రమములో అంగన వాడి టీచర్ రమాదేవి, ఆశ వర్కర్ కమలమ్మ, ఆయా బాలమ్మ పాల్గొన్నారు.

శ్రీనివాస అభ్యుదయ పాఠశాలలో..



పట్టణంలోని శ్రీనివాస అభ్యుదయ పాఠశాలలో నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమంలో స్నేహిత అమృతహస్తం సేవా సమితి రాజు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది చిలకమ్మ, సునీత, ఆశా కార్యకర్తలు రమీజ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు రెండు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ పోలియో మైలైటిస్ అనే వ్యాధి పోలియో వైరస్ వల్ల వచ్చే అంటు వ్యాధి అని ,ఈ వ్యాధి వల్ల కండరాలు బలహీన పడటం ,కాళ్ళు చేతులు పడిపోవడం , పక్షవాతం సంభవించడం జరుగుతుంది అన్నారు. అమెరికా మాజీ అధ్యక్షులు దివంగత రూజ్ వెల్ట్,ఉత్తమ పార్లమెంటేరియన్ జైపాల్ రెడ్డి లాంటి వాళ్లు పోలియో వ్యాధికి గురి అయ్యారని తులసి రెడ్డి అన్నారు .ఈ వ్యాధికి మందులు లేవు .కానీ పోలియో వ్యాక్సిన్ తో పూర్తిగా నివారించవచ్చునని తులసి రెడ్డి అన్నారు .1972 నుంచి పోలియో వ్యాక్సిన్ టీకాలు వచ్చినప్పటికీ ,1995 నుంచి పల్స్ పోలియో ప్రోగ్రాం అంటే దేశమంతా ఒకే రోజు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం ప్రారంభమైంది అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం అతి పవిత్రమైన, ప్రధానమైన కార్యక్రమం అని ,ఐదు సంవత్సరాలలోపు ప్రతి బిడ్డకు రెండు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తులసి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి వేమిరెడ్డి నాగభూషణ్ రెడ్డి, ఏఎన్ఎం సుజాత, ఆశా వర్కర్ కుమారి, గ్రామ సచివాలయ సిబ్బంది రాజేశ్వరి శివ,కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, అమర్నాథ్ రెడ్డి , ఉత్తన్న ,,ఐచర్ రమణ ,చిన్నకోట్ల నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్

విశాలాంధ్ర - వేముల : వేముల మండలంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో భూ సమస్యల పరిష్కారం కోసం పులివెందుల ఆర్డీఓ జి చిన్నయ్య ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినట్లు గా వేముల తాసిల్దార్ రెడ్డి లక్ష్మీ, ఉప తహసీల్దార్ జగదీష్ బాబు తెలిపారు. మండల పరిధిలో రైతులకు ఎలాంటి భూ సమస్యలు ఉన్న గ్రీవెన్స్ సెల్ లో పాల్గొని తమ సమస్య లకు పరిష్కారం చేసుకోవాలి అని తహసీల్దార్ మండల ప్రజలకు తెలియ చేసారు.

జగన్‌ను కలిసిన మాజీ సర్పంచ్

విశాలాంధ్ర - లింగాల : మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రామన్నుతల పల్లి గ్రామ మాజీ సర్పంచ్ వై గంగిరెడ్డి ఆదివారం బెంగళూరులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని బస్టాండ్ కూడాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ కన్వీనర్ యం.రామస్వామి రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి నాయకులతో కలిసి కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇస్మాయిల్ రెహమాన్ ఖాన్ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం వైసిపి అధినేత జగన్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైఎస్సార్ ఆడిటోరియంలో నిర్వహించిన జగన్ జన్మదిన వేడుకలకు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి హాజరయ్యారు.మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్ర హానికి పూలమాలవేశారు. 21 వ వార్డు కౌన్సిలర్ కోడి రమణ మాట్లాడుతూ పేదల పాలిట పెన్నిధి జగనన్న అన్నారు. జగనన్న పుట్టినరోజున ప్రతి ఒక్కరి పేదల హృదయాల్లో ఉన్నారని జగనన్న జన్మదినం ప్రతియేటా ఆనంద ఉత్సవాల మధ్య ఇలాగే వేడుకలను జరుపుకుం టామన్నారు.

శ్రీవారి ఆలయ సమీపంలో..

పట్టణంలో శ్రీవారి ఆలయ సమీపంలో ఆదివారం లక్కిరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మున్సిపల్ వైస్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ సివిల్ సప్లస్ డైరెక్టర్ హాలు గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కిషోర్, దేరంగుల చంద్రమౌళి, కనకం, నాగరాజు, అంబకపల్లి బాలుడు, పొట్టి పాటి మాధవాచారి,వైసిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఊరు వాడల ఘనంగా జరుపుకుంటున్నారని, జగన్ మోహన్ రెడ్డి ప్రతి కార్యకర్తల గుండెల్లో ప్రజల మనసుల్లో నిలిచారన్నారు. ఇలాంటి జన్మదినం వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు జగనన్న ఈ జన్మదిన వేడుకలను టెంకాయల శీను ఆధ్వర్యంలో వేడుకలు జరగడం సంతోషమని, ఈ వేడుకలకు అధిక సంఖ్యలో పాల్గొనడం మరీ సంతోషంగా ఉందన్నారు.

వికలాంగుల కమ్యూనిటీ భవనంలో..

స్థానిక వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఆదివారం వైసిపి అధినేత జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన సింహాద్రిపురం మండల ఇన్‌చార్జి దేవిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, బిఎస్ బ్రహ్మానందరెడ్డిలు వైసిపి నాయకుడు అరవిందనాథరెడ్డి సమకూర్చిన దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి,మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, దాసరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

26వ వార్డులో...

పట్టణ పరిధిలోని 26వ వార్డులో కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో మాజీ సీఎం జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా కౌన్సిలర్ లక్ష్మిప్రసన్న ఆధ్వర్యలో భారీ కేక్‌కట్ చేశారు. ఈ వేడుకలకు మున్సిపల్ వైస్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ సివిల్ సప్లై డైరెక్టర్ హాలు గంగాధర్ రెడ్డి, వైసిపి నాయకులు పద్మనాభరెడ్డి, చంద్రమౌళి, కనకం, కోడిగుడ్ల సంపత్,చన్నారులు పాల్గొన్నారు. వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి పట్ల నగరిగుట్ట ప్రజలు ఎనలేని ప్రేమాభిమానాలు చూపిస్తున్నారని, జగనన్న జన్మదిన వేడుకల్లో ఇంత ఘనంగా కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో జరగడం సంతోషమన్నారు.

అన్నదమ్ములు గొడవపడి అన్నను హతమార్చిన తమ్ముడు

విశాలాంధ్ర-గుర్రంకొండ :అన్నదమ్ముల గొడవ హత్యకు దారితీసింది వాల్మీకిపురం సిఐ నాగార్జున రెడ్డి కథనంమేరకు వివరాలు ఎలా ఉన్నాయి. గుర్రంకొండ మండలం కండ్రిగలో నసీబ్ ఇద్దరు కొడుకులు అన్న సాదిక్ (23) తమ్ముడు రఫిక్ (19) రాత్రి ఇద్దరు గొడవపడి తమ్ముడు రఫిక్ అన్నను కత్తితో పొడిచిన హత్య చేశాడు. సమాచారం అందుకున్న వాయల్పాడు సిఐ రాఘవరెడ్డి ఘటన స్థలానికి చేరుకొని హతమార్చిన రఫీక్ ను అదుపులో తీసుకొని విచారించగాతరచూ ఇద్దరు గొడవపడే వారిని అమ్మ మరణించింది నాన్న అన్నదమ్ములను వదిలేసి వెళ్లిపోయారు. పెద్దలు ఎవరు లేక తరచూ గొడవపడే వాళ్ళని రాత్రి అన్న మద్యం మత్తులో కత్తితో బెదిరించగా అదే కత్తితో నేను తీసుకొని పొడిచానని ఒప్పుకున్నట్లు సీఐ రాఘవరెడ్డి తెలియజేశారు.

మిట్స్‌లో యెన్.ఈ.పీ, నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్‌పై వర్క్‌షాప్

విశాలాంధ్ర-మదనపల్లె:మిట్స్‌లో జాతీయ విద్యా విధానం 2020, నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ పై ప్రత్యేక ప్రాధాన్యతతో విద్యా సంస్కరణలపై ద ృష్టి సారించే ఒక రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంటర్మీడియట్ అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ పీ. రామనాథన్, అధ్యాపకులు జ్యోతి ప్రజ్వానతో ప్రారంభించారు.కార్యక్రమంలో డాక్టర్ రామ ఎస్. కొమరగిరి,డాక్టర్ పీ. రమేష్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్. రంజిత్ భాస్కరన్, డాక్టర్ నిత్య, డాక్టర్ మనీష్ శర్మ, డాక్టర్ కే. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు డాక్యుమెంట్లతో మసీదు భూములపై కన్నేశారు



విశాలాంధ్ర-మదనపల్లె:తప్పుడు డాక్యుమెంట్లు స ృష్టించి మదనపల్లి నడిబొడ్డున ఉన్న విలువైన వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన మసీదు భూములపై శంకర్ రెడ్డి అనే వ్యక్తి కన్నేశాడని,అందులో తమకు హక్కు ఉందని అక్రమంగా ప్రవేశిస్తున్నాడని జామియా మసీద్ మేనేజింగ్ కమిటీ సభ్యులు ఆరోపించారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు ఆదివారం జామియా మసీదు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ అధ్యక్షుడు షేక్ గౌస్ మోహిద్దీన్,కార్యదర్శి సికిందర్ అలీఖాన్,సభ్యులు సాజిద్ అలీఖాన్,అబుబకర్ సిద్దిక్,మహ్మద్ జమీర్ తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్ కొట్టి మరో రైతు బలి



విశాలాంధ్ర-మదనపల్లె:.అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి మండలం, ఎనమలవారిపల్లి వద్ద శనివారం ట్రాన్స్ కో అధికారుల నిర్లక్ష్యానికి నేల వేలాడుతున్న విద్యుత్ వైర్లను తాకి రైతు చంద్రశేఖర్ అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన మరువకనే ఆదివారం నిమనపల్లి మండలం, ముస్తూరు పంచాయతీ, దిగువపల్లిలో కొబ్బరి చెట్టుకి కాయలు కోస్తున్న యువ రైతు శ్రీనివాసులు కు కింద వేలాడుతున్న విద్యుత్ వైర్లు తగిలి కరెంటు షాక్ కొట్టి చెట్టు పైనే మ ృత్యువాత చెందాడు. రెండు రోజుల వ్యవధిలో ఇద్దరు రైతులు కరెంటు షాక్ కొట్టి చనిపోవడంతో జిల్లాలో ట్రాన్స్కో అధికారుల తీరు తీవ్ర చర్చని అంశంగా మారింది.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం :నాగూర్ వలి



విశాలాంధ్ర-మదనపల్లె : పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ క ృషి చేయాలని ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పిలుపునిచ్చారు.14వ వార్డులో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ టిడిపి మహిళా లీడర్ నజ్మా సుల్తానా నాయకులు అంగడి కుమార్,వసంత ప్రసాద్,వాసు,ధరణీష్,దిలీప్,కార్తీక్,శివ,యశ్వంత్,ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

పండ్లు, బ్రెడ్లు పంపిణీ



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రొద్దు టూరు జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ నందు ప్రసవించిన మాత ృ మూర్తులకు రోగులకు కడప జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి ఏర్పాటు చేసిన పండ్లు, బ్రెడ్లను మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్ రెడ్డి పంపిణీ చేశారు.

ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు



విశాలాంధ్ర-గుర్రంకొండ :వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం గుర్రంకొండలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ హరీష్ రెడ్డి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. జమీర్ అలీ ఖాన,ప్రకాష్ రెడ్డి, యోగేంద్ర, ముక్తియార్ ఎల్వి రమణ తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్యే



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:స్థానిక వైఎంఆర్ కాలనీ అరవిందా ఆశ్రమం అరవింద స్కూల్‌లో "పల్స్ పోలియో" కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం హెచ్ఓ గీతా, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, అగస్తేశ్వర స్వామి ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి, స్థానిక కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, యోగివేమన ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ యూనియన్ అధ్యక్షులు రసూల్ గౌస్, డాక్టర్ నజీర్ లు పాల్గొన్నారు.

మదనపల్లె జిల్లా ఉద్యమంలో ఎస్టీల పాత్ర అభినందనీయం

విశాలాంధ్ర-నిమ్మనపల్లి:మదనపల్లె జిల్లా సాధన కోసం, 633 రోజుల పాటు సాగిన ప్రజా ఉద్యమంలో, ఎస్టీ ఉద్యోగులు, ఎస్టీ సంఘాలు పోషించిన పాత్ర అభినందనీయమని, మదనపల్లె జిల్లా సాధన సమితి కన్వీనర్ పీటీయం శివప్రసాద్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక అమ్మచెర్వుమిట్టలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు ఎస్టీ ఉద్యోగులు, ఎస్టీ సంఘాలు సంయుక్తంగా జిల్లా ఉద్యమ నేతల సన్మాన సభ నిర్వహించారు.మదనపల్లె, పీలేరు ఎమ్మెల్యేలు షాజహాన్ బాషా, కిషోర్ కుమార్ రెడ్డిలు కృషిచేశారన్నారు. గిరిజన ప్రతినిధిగా కోనేటి దివాకర్ జిల్లా ప్రకటించే వరకూ ఆయన ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించారని చెప్పారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం



విశాలాంధ్ర -రాజంపేట: పోలియో రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యమని శ్రీశైలం దేవస్థానం ట్రస్టు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు తెలిపారు. మండల పరిధిలోని డి.బి.ఎన్ పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలల నందు ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, పోలియో రహిత సమాజమే ప్రభుత్వ ధ్యేయమని, కావున ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ఉన్న తల్లిదండ్రులు అందరు కూడా కచ్చితంగా రెండు పోలియో చుక్కలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, పోలి చెరువు చైర్మన్ నాగేశ్వర్ నాయుడు, టీడీపీ మండల అధ్యక్షులు మేడికొండ రవికుమార్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు బావనయ్య నాయుడు, కూచివారి పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు నాగినేని దివాకర్ నాయుడు, అంగన్వాడీలు, సచివాలయ సిబ్బంది, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంక్షేమ రథసారధి వైఎస్ జగన్ : గడికోట , మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ఇంత పెద్ద ఎత్తున యువత పాల్గొని విజయవంతం చేయడం ఆనందదాయకమని లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిభిరంకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి నివాసంలో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ పుట్టినరోజు సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సుబ్బారాయుడు, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, సర్పంచులు వెంకటనారాయణ రెడ్డి, రెడ్డయ్య, జనార్దన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,వెంకటరమణ, రమణయ్య, మహేంద్ర బాబు, వలి, చెంద్రాయుడు, బిసి యువ నాయకులు లల్లు యాదవ్, గంగమ్మ ఆలయ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షాజహాన్, ఫారుక్,మాజీ సర్పంచులు భువనేశ్వర్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, రామకృష్ణయ్య, సుబ్బరాజు, నాగేంద్ర, దుర్గయ్య, వెంకటాద్రి నాయుడు, ఉప సర్పంచ్లు రాజారెడ్డి, రాజబాబు, చిన్నప్ప, రఫీ, నరేష్, వైయస్సార్సీపి మైనార్టీ నాయకులు చాన్ బాషా,నబి, జాకీర్, బాబ్జాన్, మన్సూర్, ఇర్షాద్, సద్దాం, అల్తాఫ్, హర్షద్, షేక్షావలి, సెల్వరాజ్ , తోటం శెట్టి వరుణ్ కుమార్, రఘునాథ, వైయస్సార్ సిపి నాయకులు దిన్నపాటి గజేం ద్రారెడ్డి, దప్పేపల్లి సిద్దారెడ్డి, అన్నమయ్య జిల్లా పబ్లిక్ సిటీ వింగ్ కార్యదర్శి తోపురెడ్డి మద్రెడ్డి, వైసిపి యూత్ వింగ్ అధ్యక్షుడు జగన్నాథ నాయుడు, వైసిపి నాయకులు జై చంద్ర రెడ్డి, వెంకట్రాం రెడ్డి, దప్పేపల్లి రవి రెడ్డి, శంకర్ రెడ్డి, మల్ రెడ్డి, శివమల్లప్ప నాయుడు, గంగయ్య, పురుషోత్తం, శివమల్లప్ప నాయుడు, మల్లేష్ నాయుడు, ప్రభాకర్, కొండా ఓబుల్ రెడ్డి, హరినాథ, మాజీ డీలర్ రాంబసిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, మాజీ డీలర్ రాజారెడ్డి, సిద్దయ్య, సురేంద్ర రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రెడ్డయ్య రాజు, చంద్రమోహన్, భార్గవ రాజు, ఎంపీ వెంకట్రామరాజు, సుబ్బరాజు, మన్సూర్, రామయ్య, సౌకత్ అలీ, రాఘవ, ఖలీల్, ఫయాజ్ అహ్మద్, నాగేంద్రబాబు, కృష్ణారెడ్డి, ధర్మా రెడ్డి, రవి రెడ్డి, శ్రీధర్ రెడ్డి, జయచంద్రా రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, దప్పేపల్లి రంగారెడ్డి, శంకర్ రెడ్డి, ఓబులేసు, వెంకటరమణ,చిన్న గంగిరెడ్డి, తౌసిఫ్,దిలీప్ రాజు, రఘునాథ రెడ్డి, విశ్వనాథరెడ్డి, మనోహర్ రెడ్డి, సైమన్, గంగిరెడ్డి, నాగిరెడ్డి, లక్ష్మీ రెడ్డి, ఢిల్లీ విశ్వనాథరెడ్డి, నారాయణరెడ్డి, బాబయ్య, నారాద, వరుణ్ కుమార్, లక్ష్మిరెడ్డి, సభాపతి నాయుడు,సురేంద్ర, నరసింహా రెడ్డి, చంద్ర, ఓబులేసు, రమేష్ బాబు, మధుసూదన్ రెడ్డి, చెన్నారెడ్డి, చెన్నకేశవరెడ్డి, గౌస్ పీరా, అర్షద్, వేణుగోపాల్, పురుషోత్తం, పుట్టకాల వాండ్లపల్లె రమణ, శ్రీధర్ రెడ్డి, రాఘవ, టెంకాయల భాష, విజయ్ కుమార్ రెడ్డి, తరుణ్, ఇరాన్,కళాడి వెంకట్రామి రెడ్డి,మాజీ ఫీల్డ్ ఆసిసిస్టెంట్ రమణ,బాలాజీ, ముస్లిం మైనార్టీ యువత నిజామ్, తన్వీర్ అహ్మద్, తాహిర్, ఉమర్, జిద్దు ముజాహిద్, సాదిక్, అస్లాం, సాహుల్, మహమ్మద్, పాల్గొన్నారు.

4,863 మందికి పోలియో చుక్కలు..



విశాలాంధ్ర-ఎర్రగుంట్ల : స్థానిక అర్బన్, రూరల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పిల్లలు 5,160 మంది ఉండగా ఇందులో 4,863 మందికి అంటే 94 శాతం మేర ఆదివారం పోలియో చుక్కలు వేయడం జరిగిందని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో కూడా పల్స్ పోలియో బూతులను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. అలాగే కన్స్ట్రక్షన్ సైట్ మెగా కంపెనీ వద్ద కూడా 20 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వారు వివరించారు. అంతకుముందు కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి సీనియర్ నాయకులు కత్తి వీర ప్రతాప్ రెడ్డి పాల్గొని చిన్నారులకు చుక్కల మందు వేశారు.

విధేయతకే పట్టం కట్టిన సీఎం : మండల కన్వీనర్ చిన్న పాపిరెడ్డి,బాల హుస్సేన్ రెడ్డి

విశాలాంధ్ర- మైలవరం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ పట్ల విధేయత చూపిన భూపేష్ రెడ్డికి కడప జిల్లా అధ్యక్షులుగా నియమించడం పట్ల మండల టిడిపి కన్వీనర్ చిన్న పాపిరెడ్డి, మండల కార్యదర్శి బాల హుస్సేన్ రెడ్డి, వద్దిరాల మాజీ ఎంపిటిసి నరసింహులు యాదవ్‌లు హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబుకు మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.టిడిపి నేతలు మాజీ ఎంపీటీసీనరసింహులు యాదవ్, గురువయ్య యాదవ్, ఉపేంద్ర నాథ్ రెడ్డి, నిలికంత రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, రామచంద్రుడు, మహేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,వడ్డీ కాసులు, శ్రీనివాసులు రెడ్డి జిల్లా అధ్యక్షులు భూపేష్ కు అభినందనలు తెలిపారు.

రోడ్లపై చెత్తాచెదారాన్ని క్లీనింగ్ చేసిన పంచాయతీ సిబ్బంది

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలోని సోమిరెడ్డిపల్లి సచివాలయం వన్ పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వఛరేద స్వచ్ఛఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం ద్వారా మండల అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు డిప్యూటీ ఎంపీడీవో సీనియర్ కార్యదర్శి గంపా వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠం టౌన్ నుండి ప్రభుత్వ కార్యాలయాల్లో వరకు రోడ్లకు ఇరువైపు ఉన్న చెత్త చెదారాన్ని సచివాలయ సిబ్బంది కార్మికుల తో రోడ్లన్నీ శుభ కార్యక్రమాన్ని చేపట్టారు.

2వ ప్రపంచ ధ్యాన దినోత్సవం రోగాలకు ధ్యానం దివ్య ఔషధం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం 6న ప్రకటించిందని, ఈ సందర్భంగా ఆదివారం స్థానిక విజయనగరం వీధిలోని ఓం శాంతి భవనంలో ఏర్పాటు చేసిన రెండవ వరల్డ్ మెడిటేషన్ డే కార్యక్రమంలో ధ్యాన శిక్షకురాలు శాంత మాట్లాడుతూ దైనందిన జీవితంలో నానాటికి పెరుగుతున్న వత్తిడిని అధిగమించేందుకు పలు రకాల శారీరక రుగ్మతలను తొలగించు కునేందుకు ధ్యానంఅలవర్చు కోవాలన్నారు.

అక్కినేని నాగ సుశీల జన్మదినోత్సవ వేడుకలు



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:ప్రముఖ సినీ లెజెండ్ అక్కినేని నాగేశ్వరరావు కూతురు ప్రముఖ సినీ నిర్మాత అక్కినేని నాగ సుశీల పుట్టినరోజు సందర్భంగా కామనూరు సమీపంలో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి గోశాల నందు గల గోవులకు అరటి పండ్లు, వంకాయలు, దోసకాయలు, గో గ్రాసంగా కడప జిల్లా అక్కినేని నాగార్జున యువశక్తి అధ్యక్షుడు నల్లం రవిశంకర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మలిశెట్టి సురేష్ బాబు పాల్గొన్నారు.

జిల్లా సాధన కోసం 23న బంద్ ప్రకటించిన జేఏసీ

విశాలాంధ్ర-రాజంపేట : జిల్లా సాధన కోసం రాజంపేట జాయింట్ యాక్షన్ కమిటీ చేస్తున్న నిరసనలో భాగంగా 23వ తేదీ మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు బంద్ నిర్వహిస్తున్నట్లు జేఏసీ సభ్యులు ప్రకటించారు. రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం జరుగుతున్న ఈ బందులో కలాశాలలు, పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య మరియు వ్యాపార సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా జిల్లా సాధన కోసం పాటుపడాలని, సహకరించాలని కోరారు. ఈ మేరకు ఆదివారం దీక్షా శిబిరం వద్ద నగర వ్యాప్తంగా బ్యానర్లను ప్రదర్శించారు. రాజంపేట జిల్లా కేంద్రంగా చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి లోకేష్ నాయుడుకు తమ వాణి వినిపించాలని, జిల్లా కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల రైల్వేకోడూరు, రాజంపేట, రాయచోటి తదితర నియోజకవర్గాలకు, గ్రామాల వారికి రాజంపేట కేంద్ర బిందువుగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.

ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ మహమ్మద్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండులో జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ ఆ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. భారీ బాణాసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మినీ బ్యాంక్ శంకర, నారాయణ, గోపి, శ్రీనివాసులు, భావజాన్ పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ఇర్ఫాన్ భాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రొద్దుటూరులో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాన్ భాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ చురుకుగా సహకరించాలని ఇర్ఫాన్ భాష కోరారు.

పదిలో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యం

విశాలాంధ్ర - పీలేరు :ఈ విద్యా సంవత్సరం పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యమని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగేంద్ర రాజు అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన పీలేరు పట్టణం కోటపల్లి బిసి హాస్టల్ లో సందర్శించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం హాస్టల్లోని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సహాయక అధికారి రవీంద్ర రాజు, వార్డెన్ ముని స్వామి నాయక్, జూనియర్ అసిస్టెంట్ రాచూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వై.ఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-కొండాపురం: జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కొండాపురంలోని పార్టీ కార్యాలయంలో వైసీపీ మండల కన్వీనర్ నవ జ్యోత్ రెడ్డి, గండ్లూరు నారాయణ రెడ్డిల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ లు, రచ్చబండ కార్యక్రమం నిర్వహించి శుభాకాంక్షలు తెలియచేసారు. తాళ్ల ప్రొద్దటూరులో హరినారాయ రెడ్డి ఆధ్వ ర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం వైస్సార్సీపీ నాయకులు ఒంటెద్దు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగపట్నం వద్ద గల మానసిక వికలాంగుల ఆశ్రమం నందు అన్నదానం ఏర్పాటు చేసి, దుప్పట్లు, స్వెటర్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కొండు వాసుదేవ రెడ్డి, ఖాదర్, ప్రవీణ్ యాదవ్, బాబుల్ రెడ్డి, మహబూబ్ బాష, వెంకట కొండారెడ్డి, చిన్న వెంకట రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యూఢిల్లీలో డాక్టరేట్ అందుకున్న సుదర్శన్ శర్మ



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణకర్త బండాత్మకూరు సుధర్శన్ నిర్వహించిన అనేక సేవా కార్యక్రమాలను గుర్తించిన న్యూఢిల్లీ సోక్రటీస్ షోషియల్ రీసెర్చ్ యూనివర్సిటీ 21 డిశంబర్ 2025 న ఆదివారం బండాత్మకూరు సుధర్శన్ శర్మకు గౌరవ డాక్టరేట్ అందజేసి ఘనంగా సత్కరించారు.మానవతా దృక్పథంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థచే ప్రత్యేక గౌరవ డాక్టరేట్ సాదించారు.

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని పలు గ్రామాలలో శ్రీకాంత్ రెడ్డి పార్టీ క్యాంప్ ఆఫీసులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి రాచపల్లి గ్రామంలో పాల్గొని కార్యకర్తలు ఏర్పాటుచేసిన 20 కేజీల కేకును కట్ చేశారు.ఈ కార్యక్రమంలో రాచపల్లి సర్పంచ్ వెంకటరెడ్డి, మహేష్, అమర్నాథ్ రెడ్డి, గణేష్ కుమార్ రెడ్డి, సర్వేశ్వర్ రెడ్డి, నాగార్జున, స్వామి నాయుడు, శంకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, అజీమ్, హరి , ఓబులేసు, జింక రమేష్, దీన్నే పాడు రమేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ

విశాలాంధ్ర-వేంపల్లి: స్థానిక వైసిపి కార్యాలయంలో ఆదివారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వైసిపి అధినేత జగన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఇన్‌చార్జి సర్పంచు రాచినేని శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనరు కల్లూరు చంద్ర ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాజీ సిఎం జన్మదినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-నిమ్మనపల్లి:మదనపల్లి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని మదనపల్లి రెడ్డి సంఘం అధ్యక్షుడు కనుగొండ మద్ది రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు డాక్టర్ పి ద్వారకనాథ్ రెడ్డి, తిమ్మారెడ్డి, ఉపాధ్యక్షుడు జి దేవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కంభం. నాగభూషణ్ రెడ్డి, సహాయ కార్యదర్శి పి. ప్రసాద్ రెడ్డి, కోశాధికారి ఎం చంద్రశేఖర్ రెడ్డి, కోఆర్డినేటర్ పి రామ్మోహన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, ఎస్ రెడ్డప్ప రెడ్డి, డి మల్ రెడ్డి, ఎం విజయ్ కుమార్ రెడ్డి, ఎం రెడ్డి శేఖర్ రెడ్డి, కే వినయ్ రెడ్డి, కాలాపల్లి మధుసూదన్ రెడ్డి, విషు?వర్ధన్ రెడ్డి, మోహన్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కాటంరెడ్డి, ఆర్ శివారెడ్డి, పులివెందుల పుల్లారెడ్డి, జయప్రకాశ్ రెడ్డి, అభిమానులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం: 99.2 శాతం నమోదు

విశాలాంధ్ర- నిమ్మనపల్లి:మదనపల్లె పట్టణంలో ఆదివారం చేపట్టిన పల్స్ పోలీయో కార్యక్రమం విజయవంతం అయ్యింది. 99.2 శాతం నమోదు అయ్యింది.67 బూత్‌లు, 5 మొబైల్ వాహనాలతో, 268 మంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. రమేష్ బాబు, డా. శ్రీధర్ లు వ్యవహరించారు. 5 మంది డాక్టర్ల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించారు.

మదనపల్లి పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు

విశాలాంధ్ర-నిమ్మనపల్లి: మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎస్ మహేంద్ర యొక్క ఆదేశాల మేరకు మదనపల్లి ట్రాఫిక్ సిఐ గురునాథ్ ఎస్సైలు గాయత్రి, నారాయణరెడ్డిలు, సిబ్బంది రోడ్డుకు ఒకేవైపు పార్కింగ్ ఉండే విధంగా వాహనదారులకు అవగాహన కల్పించి వాహనాలను తనిఖీ చేసి రికార్డులు సక్రమంగా లేని వాహనాలకు జరిమానాలు విధించారు. మదనపల్లి పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రజలు కూడా తమ వంతు సహకారాన్ని అందించాలని ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ గారు తెలియజేశారు.

ఘనంగా వైఎస్ జగన్ జన్మదినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 53 వ జన్మదినోత్సవ వేడుకలు ఆదివారం నియోజకవర్గంలో అత్యంత వైభవంగా జరిగాయి. కోడూరు వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. వైసిపి కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.వారిని అదుపు చేయడం సాధ్యం కాలేదు.ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంచి పెట్టారు.అన్నదాన కార్యక్రమం, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఉల్లగట్టుపోడు వైయస్సార్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, చెన్నరాజుపోడు లో వత్తలూరు సాయికిషోర్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కొండూరు అజయ్‌రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డి, ముద్దా బాబుల్ రెడ్డి, జెడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, చెవ్వు శ్రీనివాసులరెడ్డి, సర్పంచులు నాయని హరికృష్ణా రెడ్డి,దార్ల చంద్రశేఖర్,దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, బుడిగి శివయ్య, ఆనాల చంగల్ రెడ్డి, కోటగుండ్ల గోపి, ఆర్వీ రమణ, ఎంపిటిసి లు బండారు మల్లిఖార్జున, గని(రాజా),రౌఫ్,మల్లు కృష్ణారెడ్డి, నందా బాల, పర్వత విజయ్ కుమార్ రెడ్డి, పంజం వేణుగోపాల్ రెడ్డి, దామర్ల శిద్దయ్య, డివి రమణ, కొరముట్ల చంద్రశేఖర్,కంపరాజు నాగేంద్రరాజు, సంగరాజు సుదీర్ కుమార్ రాజు, కుంబా రమణ, మల్లీశ్వరి, మాజీ జెడ్పిటిసి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

భూపేష్ నియామకం పట్ల హర్షం..



విశాలాంధ్ర- ఎర్రగుంట్ల : కడప పార్లమెంటు టిడిపి అధ్యక్షులుగా జమ్మలమడుగు బాధ్యులు భూపేష్ రెడ్డిని ఆ పార్టీ అధిష్టానం నియమించడం పట్ల ఆదివారం ఎస్ ఆర్ కేఫ్ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో నిమగ్నం కావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కెఫ్ నిర్వాహకులు షరీఫ్, సాయి కిరణ్ రెడ్డితో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

వంద రోజుల ప్రణాళికతో ఉపాధ్యాయులు అనారోగ్యానికి గురి - ఎస్ టి యు



విశాలాంధ్ర - మైదుకూరు : విద్యాశాఖ రూపొందించిన పదవ తరగతి వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనీ అనారోగ్యానికి గురవుతున్నారని ఎస్ టి యు జిల్లా అడిషనల్ జనరల్ సెక్రటరీ గోశెట్టి రామ్మోహన్ ముఖ్య నాయకుల సమావేశంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్రమైన చలి వల్ల విద్యార్థులు ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని కార్యాచరణ ప్రణాళికను సవరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, రీజనల్ కన్వీనర్ రమణయ్య,మైదుకూరు మండల శాఖ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు కిరణ్ కుమార్, ఈశ్వరయ్య ఆర్థిక కార్యదర్శి విజయ నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గం



విశాలాంధ్ర- మైలవరం : రాయలసీమ ప్రాంతానికి గత ప్రభుత్వంలో ఐదు మెడికల్ ప్రభుత్వ కళాశాల తెచ్చినప్పటికీ వాటిని కూటమి ప్రభుత్వం అమలు చేయకుండా ప్రవేటీకరణ చేయడం దుర్మార్గమని నక్కోనిపల్లె వైసీపీ నాయకులు శివశంకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.మండలంలోని నక్కోనిపల్లె గ్రామంలో ఆదివారం ఉదయం మాజీ ముఖ్యమంత్రి జగన్ జన్మదినం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు రంగారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రమణ రెడ్డి, నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర -రాజంపేట: మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి 53వ పుట్టినరోజు వేడుకలు రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పాత బస్టాండ్ కూడలిలో కేకు కోసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నూరులో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చెన్నూరు : మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ,జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా 12 సచివాలయాల పరిధిలో వైసీపీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి పోచం రెడ్డి నరేన్ రామాంజుల రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్సీపి శ్రేణులు సంఘటితంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి పోచం రెడ్డి నరేన్ రామాంజుల రెడ్డి హాజరయ్యారు. మండల కో ఆప్షన్ మెంబర్ వారిష్, వైఎస్ఆర్సిపి కమలాపురం నియోజకవర్గ మైనార్టీ కన్వీనర్ అన్వర్ భాష, డాక్టర్ పసిర్, వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు హస్రత్, అబ్దుల్ రబ్, జుమన్, నూర్, ఎంపీటీసీ సాదక్ అలీ, ఎం మస్తాన్ ఆరీఫ్, మహమ్మద్ నూర్, లతో పాటు వైసీపీ మండల కన్వీనర్ జి ఎస్ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, వైఎస్ఆర్సిపి టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, లు పాల్గొన్నారు. చెన్నూరు కొత్త రోడ్డు పైన వైఎస్ఆర్ సీపీ నాయకులు జీఎస్ భాస్కర్ రెడ్డి, ఆర్ వి ఎస్ ఆర్,చీర్ల సురేష్ యాదవ్, ద్వారకనాథరెడ్డి, నిత్య పూజ, చంద్ర రెడ్డి, ఆధ్వర్యంలో, కొక్కరాయపల్లె పాలగిరి గిరి, పాలగిరి శివారెడ్డి ఆధ్వర్యంలో, కొండపేటలో వైయస్ఆర్ సీపీ నాయకులు సర్పంచ్ తుంగ చంద్రశేఖర్ యాదవ్, ఎంపీటీసీ దుంప నాగిరెడ్డి, మాజీ ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో, బలిసింగనపల్లె దాదిరెడ్డి భాగ్యమ్మ, సౌ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో, ఓబులంపల్లె చల్ల వెంకట సుబ్బారెడ్డి చల్లా శివారెడ్డి ఆధ్వర్యంలో, రామనపల్లె లో గిరిధర్ రెడ్డి, రాము రెడ్డి, దేవగుడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో, ముండ్లపల్లె మహేశ్వర్ రెడ్డి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో, రాచినాయపల్లిలో సొంట్టం నారాయణరెడ్డి ఆధ్వర్యంలో అలాగే శివాలపల్లెలో వైఎస్ఆర్సిపి నాయకులు సర్పంచ్ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో, జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలోవైస్సార్ సీపీ మండలకన్వీనర్ జిఎస్ భాస్కర్ రెడ్డి, దాదిరెడ్డి భాగ్యమ్మ, వైఎస్ఆర్సిపి నాయకులు ముదిరెడ్డి సుబ్బారెడ్డి, గుమ్మల్ల శివారెడ్డి,సి. ద్వారకనాథరెడ్డి, ఓబుల్ రెడ్డి (చిన్నబాబు) కృష్ణారెడ్డి, హస్రత్, సర్పంచ్ తుంగ చంద్రశేఖర్ యాదవ్, ఎంపీటీసీ దుంప నాగిరెడ్డి, జుమన్, పవన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానూలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కుల మతాలకు అతీతంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మానవజాతి మనుగడకు భూలోకంలో కన్య గర్భమునుండి మనుష్య కుమారుడుగ జన్మించి ప్రపంచ ప్రజలకు ఆరాధ్యుడుగా నిలిచిన గొప్పదేవుడు యేసుక్రీస్తు ప్రభువు అని మైనారిటీ నాయకుడు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీఎస్ అమీర్ బాబు తెలిపారు. కడపలోని రైల్వే స్టేషన్ రోడ్డులోని ఆరోగ్య మాత ఆర్ సి ఎం చర్చిలో టీడీపీ జిల్లా అది కార ప్రతినిది ఆమూరి బాలదాసు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకను హిందూ ముస్లిం క్రిస్టియన్ వర్గాల నాయ కులతో ఘనంగ నిర్వహించారు.కులమతాలకు అతీతుడు అమీర్ బాబును చేర్చి ఫాదర్స్ సిస్టర్స్ నాయ కులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చర్చి ఫాదర్స్.బి.జ్వానేష్ సిస్టర్స్ సరీనా.సిస్టర్ సుజాత ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ పండుగను కొనియాడారు ఈ కార్యక్రమంలో సంగసేవకులు మైనారిటీ నాయకులు షేక్ సలావుద్దీన్ అశ్రఫాలిఖాన్ ఫక్రుద్దీన్ విశ్రాంతి అదికారి ఆర్డీఓ మునిరాజు జి స్వామినాథ అబ్దుల్లబాయ్ సయ్యద్ రెహమాన్ నాసరాలి దేవర కృష్ణ కేవీరమణ ప్రభాకర్ నాగమునెయ్య సాల్మన్ పాల్గొన్నారు.

జగనన్న జన్మదిన వేడుకల్లో చీరలు పంపిణీ



విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురంలో ఆదివారం వైసిపి అధినేత జగన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని చేనేత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో వైసిపి మండల నాయకులు దేవిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు.కేక్‌కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పుట్టినరోజు వేడుకలు ఒక పండుగ వాతావరణంలో నిర్వహించుకోవడం ఆనందదాయమన్నారు.జగన్‌కు దీర్ఘాయురారోగ్యాలు ప్రసాదించాలని ఆయన భగవంతుడిని వేడుకున్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బ్రహ్మానందరెడ్డి, కిశోర్‌రెడ్డి,రిషికేశవరెడ్డి, నీలవర్ధన్‌రెడ్డి, ముల్లా బిలాల్, రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నోటీసు

విల్ కేస్ నెం.03/2025

గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం ఫ్లాట్ సం. 422, డి-బ్లాక్, అమరావతి ఐకాన్ అపార్ట్‌మెంట్స్, ఆశ్రమం రోడ్డు, కాపురస్తులు ఆకుల వెంకట శివయ్య, తండ్రి : ఆకుల సిద్ధప్ప తన తాలూకు ఈ దిగువ తెలిపిన ఆస్తులు తన తదనంతరం తన సోదరుని కూతురుకి చెందులాగున ది. 14-07-2025 వీలునామాను ఫ్లాట్ నెం. 422, డి-బ్లాక్, అమరావతి ఐకాన్ అపార్ట్‌మెంట్స్, ఆశ్రమం రోడ్డు, తాడేపల్లి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. తన నివాసంలోని వీలునామాను వ్రాసిరి. తన పెద్దనాన్న గారు ది. 14-08-2025 సం॥రం తేదీన డాక్టర్ రమేష్ కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ మరణించినట్లుగా చెప్పుచూ ఆకుల శ్వేత గారు సదరు వీలునామాను విచారణ నిమిత్తం పటమట సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయములో ది. 10-12-2025 సం॥రం తేదీన దాఖలు చేసినారు. **ఆస్తుల వివరములు :**

1. ద్వి అంతస్తుల భవనం, డోర్ నంబర్ 15-5-13-2, ఆర్.ఆర్.ఎస్. కాలనీ, మదనపల్లి మునిసిపాలిటీ, అన్నమయ్య జిల్లా.
2. భూమి + 2 అంతస్తులు కలిగిన భవనం, డోర్ నెం. 10-91-1, ఫ్లాట్ నం. 17, ది గంగరాపు రామయ్య లేఅవుట్, సర్వే నం. 415/5, పొన్నుటిపాలెం గ్రామ పంచాయితీ పరిధిలో, మదనపల్లి మండలం, అన్నమయ్య జిల్లా.
3. రెండు ఖాళీ హౌస్ ప్లాట్లు, ప్లాట్ నంబర్లు 1 మరియు 2, మొత్తం విస్తీర్ణం 479.25 చదరపు గజాలు, సర్వే నంబర్ 776/1, సోమలగడ్డ వద్ద, చిన్న తిప్ప సముద్రం గ్రామ పంచాయత్, మదనపల్లి మండలం, అన్నమయ్య జిల్లా.
4. నా అవిభాజిత భాగం కలిగిన వ్యవసాయ భూములు, కోటవూరు గ్రామం మరియు బీ.కోతకోట మండలం పరిధిలోని వివిధగ్రామ పంచాయితీలలో ఉన్నవి, అన్నమయ్య జిల్లా.

పైన వివరించిన వీలునామా పుట్టుక గురించి విచారణను ది. 06-01-2026 సం॥రం తేదీకి వాయిదా వేయబడినది. కనుక సదరు వీలునామా రిజిస్ట్రేషన్ గురించి ఆక్షేపణలను వాయిదా రోజున సాయంకాలం గం. 3.00 లకు స్వయముగా గాని లేక లాయరు గారి ద్వారా గాని తెలియపర్చుకోవలెను. సాక్షులను స్వయముగా హాజరు పర్చుకోలేని యెడల వాయిదాకు పది రోజులు అధికారం పొందిన ఏజెంట్ మూలముగా గాని తప్పక హాజరుకావాలసినది. ముందుగా యీ కార్యాలయము ద్వారా సమనులు పంపుకొనవచ్చును.

సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయం,
పటమట
తేది : 17-12-2025

(ఎస్. రేవంత్)
సబ్ రిజిస్ట్రారు, పటమట.